జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 200 విశాఖపట్నం | బుధవారం 06 ఏప్రిల్ 2022 | 8 పేజీలు | వెల : 5.00



# ప్రధాని మోదీతో జగన్ భేటీ..

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. ప్రధానితో గంటకు పైగా సీఎం భేటీ కొనసాగింది. రాష్ట్రానికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ఈమేరకు సీఎం జగన్ ప్రధానికి వినతి పత్రం అందజేశారు. పోలవరం ప్రాజెక్టు, కడప స్టీల్ ప్లాంట్, జాతీయ ఆహార భద్రతా చట్టం అర్హుల ఎంపికలో హేతుబద్ధత, తెలంగాణ డిస్కంల నుంచి రాష్ట్రానికి బకాయిలు తదితర అంశాలను ప్రధాన మంత్రికి సీఎం నివేదించారు. ముఖ్యమంత్రి నివేదించిన అంశాలపట్ల ప్రధాని సానుకూలంగా స్పందించారు.

**ప్రధానికి సీఎం నివేదించిన అంశాలు:**

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని కోరుతున్నాను. 2019, ఫిబ్రవరి 11న జరిగిన టెక్నికల్ అడ్వైజరీ కమిటీ పోలవరం ప్రాజెక్ట సవరించిన అంచనాలను రూ. 55, 548.87 కోట్లుగా నిర్ధారించింది. ఈ అంచనాలకు వెంటనే ఆమోదం తెలపాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రాజెక్టును పూర్తిచేయడానికి ఇంకా రూ. 31,188 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరాన్ని మీ ముందుకు తెస్తున్నాను. ఇందులో నిర్మాణ పనులకోసం రూ. 8,590 కోట్లు, భూ సేకరణ పునరావాసంకోసం రూ. 22,598 కోట్లు ఖర్చవుతుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వైజ్‌గా బిల్లుల చెల్లింపును సవరించాలని కోరుతున్నాం. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చుకు, కేంద్ర చెల్లిస్తున్న బిల్లులకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటోంది. ఈ ఆంక్షల వల్ల రూ. 905 కోట్ల బిల్లులను కూడా పోలవరం ప్రాజెక్ట్‌అథారిటీ తిరస్కరించింది. కాంపొనెంట్‌వారీగా కాకుండా మొత్తం ప్రాజెక్టులో జరిగే పనులను టరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. అంతేకాకుండా నిధులను నకాలానికే విడుదలచేయాలని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్ట్ కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ఎలాంటి ఆలస్యం లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు బదిలీచేయాలని కోరుతున్నాను. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల గుర్తింపుకోసం అనుసరిస్తున్న విధానం లోపభూయిష్టంగా ఉంది. దీనివల్ల ఏపీకి అన్యాయం జరుగుతోంది. రాష్ట్రంలో 1.45 కోట్ల కుటుంబాలకు రేషన్ అందిస్తుంటే, ఇందులో కేంద్రం నుంచి కేవలం 0.89 కోట్ల కుటుంబాలకు మాత్రమే అందుతోంది. మిగిలిన 0.56 కోట్ల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా నిధులు ఖర్చుచేస్తూ రేషన్ ఇస్తోంది. ఆర్థికంగా బాగున్న మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లోని 75శాతం, పట్టణ-నగర ప్రాంతాల్లోని 50శాతం ప్రజలకు రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే, ఏపీలో మాత్రం 61శాతం రూరల్, 41శాతం అర్బన్ ప్రజలకు మాత్రమే రేషన్‌ను ఇస్తున్నారు. దీన్ని వెంటనే సరిదిద్దాలని విజ్ఞప్తిచేస్తున్నాను. భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు సంబంధించి సైట్ క్లియరెన్స్ అప్రూవల్ గడువు ముగిసింది. తాజాగా క్లియరెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈమేరకు పౌరవిమానయాన శాఖకు తగిన ఆదేశాలు (మిగతా 2లో..)

## ఏపీ రాజధానికి శరద్ పవార్ మద్దతు





న్యూఢిల్లీ: ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌తో అమరావతి జేఏసీ నేతలు, రైతులు భేటీ అయ్యారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, కాంగ్రెస్ నేత సుంకర పద్మశ్రీ కూడా శరద్ పవార్‌తో భేటీ అయ్యారు. అమరావతి రైతుల సమస్యలను, రాజధానిపై హైకోర్టు తీర్పును శరద్‌పవార్‌కు రేణుకాచౌదరి వివరించారు. జగన్ 3 రాజధానుల కాన్సెప్ట్ తీసుకోవడానికి కారణమేంటని శరద్‌పవార్ అడిగారు. జగన్ సీఎం అయ్యాక సడెన్‌గా నిర్ణయం తీసుకున్నారని రైతులు వివరించారు. పార్లమెంట్‌లో ఏపీ రాజధాని అంశానికి మద్దతిస్తామని రైతులకు శరద్‌పవార్ తెలిపారు.

## ఇమ్రాన్ ఖాన్‌కు ఎన్నికల కమిషన్ షాక్




ఇస్లామాబాద్ : మూడు నెలల్లో ఎన్నికలు జరగాలనుకున్న పాకిస్థాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు ఆ దేశ ఎన్నికల కమిషన్ జలక్ ఇచ్చింది. వివిధ కారణాలను చూపుతూ ఈ ఎన్నికలను నిర్వహించడానికి కనీసం ఆరు నెలలు పడుతుందని చెప్పింది. న్యాయపరమైన, రాజ్యాంగపరమైన, లాజిస్టికల్ సవాళ్ల వల్ల ఈ ఎన్నికలను మూడు నెలల్లోగా నిర్వహించడం సాధ్యం కాదని తెలిపింది. (మిగతా 2లో..)

## సంక్షోభం దిశగా ఏపీ..: చంద్రబాబు



అమరావతి: సంక్షోభం దిశగా ఏపీ పయనిస్తోందంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఒక్కో కుటుంబంపై ఏడాదికి లక్ష భారం పడుతోందన్నారు. రాష్ట్రంలో పరిస్థితులపై ఆయన ట్వీట్ చేశారు. సంక్షేమ పథకాలకు పది శాతం పంచి.. మిగిలిన 90 శాతం దోచుకుంటు న్నారని ఆయన విమర్శించారు. గతంలో సంతోషంగా, సంక్షేమంగా సాగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయాణం ఇప్పుడు సంక్షోభం దిశగా పయనిస్తోందని అందులో పేర్కొన్నారు. చెత్త పన్నులు, పెరిగిన కరెంటు చార్జీలు, భగ్గుమం టున్న నిత్యావసరల ధరలతో ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయన్నారు. ఇసుక, మద్యం వంటి వాటితో జరిగే దోపిడీ సరేసరి, వైసీపీ సర్కార్ బాదుడే బాదుడు విధానంతో రాష్ట్ర ప్రజలు విలవిల్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. మీ కష్టార్జితాన్ని పిండుకుని, తాను దర్జాగా దండుకుంటున్న జగన్ పాలనపై ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తాను అప్పులు చేస్తూ, వాటి కోసం జనం జేబులు ఖాళీ చేస్తున్న ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టాలన్నారు. ప్రభుత్వ పన్నులు, బాదుడుపై తాము చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు.

## చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోంది : సోనియా గాంధీ



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ హాని కలిగించే విధంగా చరిత్రను వక్రీకరిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోపించారు. ఒక రాష్ట్రం తర్వాత మరొక రాష్ట్రంలో అధికార పార్టీకి, ఆ పార్టీ నేతలకు రాజకీయ చర్చలో విభజన, కేంద్రీకరణ ఎజెండా ఓ భాగంగా మారిపోయిందన్నారు. ఈ శక్తులను నిలువరించవలసిన కర్తవ్యం మనకు ఉందని చెప్పారు. సోనియా గాంధీ మంగళవారం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, ప్రాచీన చరిత్రను మాత్రమే కాకుండా సమకాలిక చరిత్రను కూడా బీజేపీ వక్రీకరిస్తోందన్నారు. ఈ ఎజెండాకు అగ్నికి ఆజ్యం తోడయ్యేలా చేయడానికి కొన్ని అంశాలను దురుద్దేశంతో లేవనెత్తుతోందన్నారు. ఈ విద్వేష, ప్రతికూల శక్తులను మనమంతా ఎదిరించాలని చెప్పారు. అనేక శతాబ్దాల నుంచి భారత దేశ వైవిధ్యభరితమైన సమాజంలో స్థిరపడిన శాంతి, సామరస్యాలకు నష్టం కలిగించడానికి తాము అవకాశం ఇవ్వబోమని తెలిపారు. ప్రభుత్వ కంపెనీలను విక్రయించే పథకాన్ని కూడా ఆమె తప్పుబట్టారు. 2016లో పెద్ద నోట్ల రద్దు మాదిరిగానే ఈ పథకం వల్ల కూడా విపత్తు సంభవిస్తుందని హెచ్చరించారు. ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్)పై వడ్డీ రేటును ప్రభుత్వం తగ్గించిందని, అసెట్ మోనెటైజేషన్ అనే ఆకర్షణీయమైన పేరు పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని మండిపడ్డారు. చరిత్రను వివరించడంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. దేశంలో లోటుపాట్లకు కారణం మన దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ అని బీజేపీ ఆరోపిస్తోంది.

## ఏకవాక్య తీర్మానం చేస్తే భయపడి పోతారా?: పవన్ కల్యాణ్



అమరావతి: రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు బాధాకరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రైతు లేకపోతే జీవనాధారం లేదని, అలాంటి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా ఇవ్వడంలేదని వ్యాఖ్యానించారు. రైతు ఆత్మహత్యలకు కారణం ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కర్నూల్ జిల్లాలో 353 మంది, అనంతపురంలో 173 మంది, ఉభయ గోదావరి జిల్లాల్లో 85 మంది కౌలు రైతులు చనిపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. తామంటే వైసీపీకి ఎందుకంత భయమని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఏకవాక్య తీర్మానం చేస్తే భయపడిపోతారా? అని వ్యాఖ్యానించారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోకూడదంటే భయమా అని పవన్ కల్యాణ్ నిలదీశారు. మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి ప్రత్యేక రేట్లకు ఎందుకు అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కష్టాల్లో ఉన్న వ్యక్తులకు ఏం చేయగలమని తాను ఆలోచిస్తానని చెప్పారు. మహానుభావుల త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పవన్ గుర్తు చేశారు.

# తారాస్థాయికి కృష్ణా జలాల వివాదం..

### తెలంగాణను కట్టడి చేయాలంటూ ఏపీ లేఖ




అమరావతి: కృష్ణా జలాల వాడకం విషయంలో తెలంగాణను కట్టడి చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు మరోసారి లేఖ రాసింది. కృష్ణా జలాల వాడకం విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల మధ్య గత కొంత కాలంగా వివాదం నడుస్తోంది. నదీ జలాల వాటా విషయంలో వివాదం రెండు రాష్ట్రాల మధ్య తారాస్థాయికి చేరింది. ఈ క్రమంలో తాజాగా కృష్ణా జలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాయడం మరో వివాదంగా మారనుంది. విద్యుత్ ఉత్పత్తి కోసం నాగార్జున సాగర్ జలాలను తెలంగాణ ప్రభుత్వం వినియోగిస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సభ్య కార్యదర్శికి లేఖ రాశారు. గతేడాది వర్షాకాలం ప్రారంభం కాకముందే నాగార్జున సాగర్ నుంచి నీటిని తరచూ విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించడం వలన పులిచింతల ప్రాజెక్టులో స్పిల్ వే రేడియల్ గేట్లను తెరవడం, మూయడం చేయాల్సి వచ్చిందని ఈ లేఖలో పేర్కొన్నారు. ఈ కారణంగా స్పిల్ వే గేట్ నెంబర్ 16 కొట్టుకుపోయిందని తెలిపారు. ఆ గేటును ఇప్పటికీ అమర్చలేదని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఉత్పత్తి కోసం తెలంగాణ రాష్ట్రం నీటిని విడుదల చేస్తూ పోతే పులిచింతల రిజర్వాయర్ పూర్తి స్థాయి మట్టానికి చేరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికంగా వచ్చే నీటిని ప్రకాశం బ్యారేజీకి విడుదల చేయాల్సిన పరిస్థితి తలెత్తుందని తన లేఖలో రాశారు. ఇప్పటికే ప్రకాశం బ్యారేజ్ నిండుగా ఉందని, ఎగువ నుంచి వచ్చే నీరు సముద్రం పాలవుతుందని అన్నారు. అంతే కాదు, ఈ వేసవిలో నాగార్జు న సాగర్ పరిధిలో తాగునీటి కోసం తీవ్రమైన డిమాండ్ ఉంటుందని, ఈ కారణంగా అమూల్యమైన నీటిని పొదుపు చేసుకోవాల్సిన అవసరం ఉందని లేఖలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. అటు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్‌తో భేటీ కానున్నారు. ఆయనతో సమావేశం సందర్భంగా నదీ జలాల విషయం ప్రస్తావనకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## సమస్య వినగానే స్పందించే తత్త్వం.. చీరాల వాసులకు ఆత్మీయులను చేసింది



చీరాల, ఏప్రియల్ 5, ప్రజాపాలన : సమస్య ఏదైనా సత్వరవే స్పందించి, ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసే తత్త్వం కరణం వారిది అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామ్, ఆయన తనయుడు, వైసిపి యువ నేత కరణం వెంకటేష్ బాబు ల కు అటువంటి తత్త్వం ఉండబట్టే, చీరాల ప్రజలకు అతి తక్కువ కాలంలోనే, అత్యంత ఆత్మీయులయ్యారని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యం డి డాక్టర్. తాడివలస దేవరాజు అ న్నారు. చీరాల బాపనయ్య కళ్యాణ మండపంలో జరిగిన ప్రాథమిక వైద్యుల సంక్షేమ సంఘం, మూడవ వార్షికోత్సవ కార్యక్రమంలో వైసిపి యువ నేత కరణం వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రాథమిక వైద్యుల సేవలు గ్రామాలలో ఎంతో విలువ అయినవన్నారు. ప్రభుత్వం ప్రాథమిక వైద్యులను గుర్తించే విధంగా, చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి ద్వారా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తామని, మరియు ప్రాథమిక వైద్యులకు ఎటువంటి సమస్యలు ఉన్నా,వాళ్ళకి అండగా ఉండి,వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్ధార్థ మాట్లాడుతూ, ప్రాథమిక వైద్యులందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎం. డి. డాక్టర్.తాడివలస దేవరాజు మాట్లాడుతూ, ప్రాథమిక వైద్యులు అందరూ నిరంతరం నిత్య విద్యార్థుల వలె ఉండాలని, ప్రాథమిక వైద్యానికి సంబంధించినటువంటి లేటెస్ట్ సమాచారాన్ని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్యుల ద్వారా అందిస్తామని తెలిపారు.డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం గురించి ,అందులో వచ్చు ఆపరేషన్ల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యుల రాష్ట్ర నాయకులు రామారావు, నాగేశ్వరరావు ,కొండలరావు, శ్రీనివాస్ మరియు చీరాల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబశివరావు, కే సుబ్బారావ్, ప్రవీణ్ , సోమశేఖర్, కె వెంకటేశ్వర్లు, విజయ్ ,గోలి శ్రీనివాస్ ,కుంకలమర్రు వెంకటేశ్వర్లు, స్వరశీను, రాము ,శ్రీనివాస్ ,శేఖర్, రావూరి శ్రీనివాస్ స్వామి,మోహన్ రావు,చీరాల మున్సిపాలిటీ కౌన్సిలర్ లు కీర్తి వెంకట్రావు, ఎబినేజర్, రాజు, బాలకృష, వైఎస్ఆర్సిపి నాయకులు, కరణం అభిమానులు , చీరాల ,కారంచేడు, చిన్నగంజాం, పర్చూరు, రేపల్లె మండలాల నుండి గ్రామీణ ప్రాథమిక వైద్యులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ మాజీ ప్రధానిగా చేసిన సేవలు చిరస్మరణీయం



చీరాల, ఏప్రియల్ 5, ప్రజాపాలన : భారతదేశ అభ్యున్నతికి దేశ అభివృద్ధికి దళితుల సంక్షేమానికి భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావ్ు చేసిన సేవలు చిరస్మరణీయమని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ అన్నారు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ు జయంతి వేడుకలను పురస్కరించుకుని, జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీ పోతుల సునీత,ఆర్ డి వో సరోజిని,మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, వైసిపి యువ నేత కరణం వెంకటేష్ బాబు ఇతర వైసిపి నాయకులు, అధికారులు బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు,ఇతర నాయకులతో నియోజకవర్గం పరిస్థితులపై చర్చించారు.కార్యక్రమం లో ఆయా శాఖలఅధికారులు,వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా సౌకర్యాల ఏర్పాటు చేయాలి - బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ



చీరాల, ఏప్రియల్ 5, ప్రజాపాలన : చీరాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ప్రజలకు సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.విజయ అధికారులను ఆదేశించారు. మంగళవారం చీరాల లో నూతనంగా ఏర్పాటు చేసిన, రెవెన్యూ డివిజన్ కార్యాలయా న్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అవసరమైన, మౌలిక సదు పా యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. బాపట్ల జిల్లాలో అగ్రికల్చర్, అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెస్ పరిశ్రమలు ఏర్పాటు చేసి,ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, తహసీల్దార్ మహేశ్వరి,వై.సి.పి నాయకులు కరణంవెంకటేష్,పోతులసురేష్ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



చీరాల, ఏప్రియల్ 5, ప్రజాపాలన : భారత మాజీ ఉపప్రదాని బాబు జగజ్జీవన్ రామ్ , జయంతి వేడుకలను,చీరాల మండల బి.జె.పి. శాఖ ఆధ్యర్యంలో,అత్యంత ఘనంగా నిర్వహించారు.స్థానిక ముక్కోణం పార్క్ సెంటర్లోఉన్న,దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహా నికి బాపట్ల జిల్లా బి.జె.పి. అధ్యక్షులు ముప్పల వెంకట రమణారావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బి.జె.పి. చీరాల అసెంబ్లీ ఇంచార్జి అరవపల్లి కుమార్ , చీరాల సోషల్ మీడియా కన్వీనర్ వేముల వెంకటేష్ , పింజల భరణి రావు, పందిటి రామ స్వామి ,రత్నం,బిట్ర శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## పార్స్ చంద్రగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా పి.రవి, ప్రధాన కార్యదర్శిగా జి.గోపిశేఖర్ మరియు కార్యదర్శిగా పి.సదానందం నియామకం



ఏప్రిల్ 05 , ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ చంద్రగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా పి.రవి, ప్రధాన కార్యదర్శిగా జి గోపిశేఖర్ మరియు కార్యదర్శిగా పి. సదానందం నియమితులయ్యారు. ఈ మేరకు చంద్రగిరి నియోజకవర్గం అధ్యక్షులు వి ద్వారక బహుజన , చంద్రగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా పి.రవి, ప్రధాన కార్యదర్శిగా జి గోపిశేఖర్ మరియు పి.సదానందం కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. పి.రవి, జి గోపిశేఖర్ మరియు పి. సదానందం నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా నమ్మి అప్పారావు నియామకం



ఏప్రిల్,05 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ నమ్మి అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు (పార్స్) నేషనల్ కన్వీనర్ డా .కె .శివ భాగ్యరావు బహుజన, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా నమ్మి అప్పారావు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు నమ్మి అప్పారావు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

# నరసరావుపేట మున్సిపాలిటీలో ఆర్యూబీ ను నిర్మించాలి

**నరసరావుపేట పల్నాడు జిల్లాగా ఏర్పడింది**
**ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించుటకు వీలుగా ఆర్యూబీ ను నిర్మించాలి**
**50శాతం నిర్మాణ భారాన్ని భరించేందుకు మున్సిపాలిటీ సిద్ధంగా ఉంది**
**కోవిడ్ కు ముందు లాగా నడికుడి, పిడుగురాళ్ల స్టేషన్లలో రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోండి**
**' ఆదర్శ్ స్టేషన్ ' పథకం కింద నడికుడి స్టేషన్ ను ఆధునీకరించాలి**
**కేంద్ర రైల్వే మంత్రికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు విజ్ఞప్తి**



ఢిల్లీ.ఏప్రిల్ 5.(ప్రజాపాలన ప్రతినిధి)ఇప్పటికే నరసరావుపేట పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయని, ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో పల్నాడు జిల్లా నరసరావుపేట వేదికగా ఏర్పడిన నేపథ్యంలో ఈ ట్రాఫిక్ ఇబ్బందులు మరింత పెరుగుతున్న దృష్ట్యా నరసరావుపేట మున్సిపాలిటీ లో రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యూ బీ) ను నిర్మించాలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్విని వైష్ణవ్ ను అభ్యర్థించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నరసరావుపేట మున్సిపాలిటీ గ్రేడ్ - 1 మున్సిపాలిటీ అని, ప్రస్తుతం జిల్లాగా కూడా మారిందని వివరించారు. ఈ పరిస్థితుల్లో ట్రాఫిక్ సమస్యలు రెట్టింపు కానున్నాయని పేర్కొన్నారు. ఈ అర్యూబీ నిర్మాణంలో 50శాతం వ్యయ భారాన్ని మున్సిపాలిటీ భరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రికి వివరించారు. ఈ అర్ యూ బీ ఏర్పాటును స్పెషల్ కేస్ గా పరిగణించి.. దీన్ని మంజూరు చేసి త్వరితగతిన నిర్మించాలని కోరారు. అలగే పల్నాడు ప్రాంతంలో ప్రధాన స్టేషన్లుగా ఉన్న పిడుగురాళ్ల, నడికుడి రైల్వే స్టేషన్ లలో కరోనాకు ముందు లాగా రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. నిత్యం ఈ స్టేషన్లు నుండి భారీగా ప్రయాణీకులకు రాకపోకలు సాగిస్తుంటారని, ప్రస్తుతం రైళ్లు అగకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యని పరిష్కరించాలని కోరారు. నడికుడి స్టేషన్ ను ఈ ఏడాది ' ఆదర్శ్ స్టేషన్' పథకం కింద చేర్చి అప్ గ్రేడ్ చేయాలని, ఆధునీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన ఆధునీకరించి పల్నాడు ప్రజలకు మేలు చేయాలని కోరారు.

## ప్రాథమిక వైద్యులకు అండగా ఉంటాం: వైసిపి యువనేత కరణం వెంకటేష్




చీరాల, ఏప్రియల్ 5, ప్రజాపాలన : ప్రాథమిక వైద్యులకు ఎటువంటి సమస్యలు ఉన్నా,వాళ్ళకి అండగా ఉండి,వాటిని పరిష్కరిస్తామని వైసిపి యువ నేత కరణం వెంకటేష్ బాబు హామీ ఇచ్చారు.చీరాల బాపనయ్య కళ్యాణ మండపంలో జరిగిన ప్రాథమిక వైద్యుల సంక్షేమ సంఘం, మూడవ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కరణం వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వైసిపి యువనేత కరణం వెంకటేష్ మాట్లాడుతూ, ప్రాథమిక వైద్యుల సేవలు గ్రామాలలో ఎంతో విలువ అయినవన్నారు. ప్రభుత్వం ప్రాథమిక వైద్యులను గుర్తించే విధంగా, చీరాలశాసనసభ్యులు కరణంబలరాంకృష్ణమూర్తి ద్వారా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకునివెళ్తామన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్ధార్థ మాట్లాడుతూ, ప్రాథమిక వైద్యులందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.శ్రీ కామా క్షి కేర్ హాస్పిటల్ ఎం.డి. డాక్టర్.తాడివలస దేవరాజు మాట్లాడుతూ, సమస్య ఏదైనా సత్వరమే స్పందించి, ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసే తత్త్వం కరణం వారిది అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామ్, ఆయన తనయుడు, వైసిపి యువ నేత కరణం వెంకటేష్ బాబు లకు అటువంటి తత్త్వం ఉండబట్టే, చీరాల ప్రజలకు అతి తక్కువ కాలంలోనే, అత్యంత ఆత్మీయులయ్యారన్నారు.ప్రాథమిక వైద్యులు అందరూ నిరంతరం నిత్య విద్యార్థులవలె ఉండాలని, ప్రాథమిక వైద్యానికి సంబంధించినటువంటి లేటెస్ట్ సమాచారాన్ని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్యుల ద్వారా అందిస్తామని తెలిపారు.డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీపథకం గురించి, అందులో వచ్చు ఆపరేషన్ల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యుల రాష్ట్రనాయకులు రామారావు, నాగేశ్వరరావు ,కొండలరావు, శ్రీనివాస్,చీరాల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబశివరావు, కే సుబ్బారావ్, ప్రవీణ్ ,సోమశేఖర్, కె వెంకటేశ్వర్లు, విజయ్ ,గోలి శ్రీనివాస్ ,కుంకలమర్రు వెంకటేశ్వర్లు, స్వరశీను, రాము ,శ్రీనివాస్ ,శేఖర్, రావూరి శ్రీనివాస్స్వామి,మోహన్ రావు,చీరాలమున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, ఎబినేజర్, రాజు, బాలకృష,వైఎస్ఆర్సిపి నాయకులు, కరణం అభిమానులు, చీరాల, కారంచేడు, చిన్నగంజాం, పర్చూరు, రేపల్లె మండలాల గ్రామీణ ప్రాథమిక వైద్యులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీతో జగన్ భేటీ..

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాను. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం కడపలో సమగ్ర స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ మెకాన్ ఇప్పటికీ తన నివేదికను ఇవ్వలేదు. రాయలసీమ, కడప జిల్లా ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వమే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు నడుంబిగించింది. దీనికోసం వైయస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసింది. ఈమేరకు కేంద్రం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. అలాగే ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాంతాలను కేటాయించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. 16 చోట్ల బీచ్‌శాండ్ ఉన్న ప్రాంతాలను ఏపీఎండీసీకి కేటాయించాలని కోరుతున్నాను. అటమిక్ ఎనర్జీ విభాగం ఇప్పటికే 2 ప్రాంతాలను ఏపీఎండీసీకి కేటాయించింది. దీనికి సంబంధించిన అనుమతులు కూడా పెండింగులో ఉన్నాయి. మిగిలిన 14 ప్రాంతాలకు సంబంధించి కేటాయింపులు, అనుమతులకు ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. మహమ్మారులు సోకినప్పుడు ప్రజారోగ్య వ్యవస్థ ఎంత కీలకమో ఇటీవల కోవిడ్ పరిస్థితుల్లో వెల్లడైంది. ప్రజారోగ్య వ్యవస్థలో మౌలిక వసతులను గణనీయంగా పెంచడానికి ఏపీ ప్రభుత్వం భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రంలో 11 బోధనాసుపత్రులు ఉన్నాయి. కొత్తగా మరో మూడింటికి కేంద్రం అనుమతులు మంజూరుచేసింది. వీటి పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరో 12 బోధనాసుపత్రులకు కూడా వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరుతున్నాం. విభజన కారణంగా రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లింది.రెవిన్యూ గ్యాప్‌ను భర్తీకోసం ఇచ్చిన నిధుల్లో తీవ్ర వ్యత్యాసం ఉంది. ఆమేరకు ఆర్థికంగా ఏపీకి నష్టం వాటిల్లింది.విభజన నాటికి పెండింగ్ బిల్లుల బకాయిల రూపంలో, 10వ వేతన సంఘం సిఫార్సుల అమలులో భాగంగా ఇవ్వాల్సి బకాయిల రూపంలో తదితర కార్యక్రమాల వల్ల దాదాపు రూ. 32,625.25 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంతంగా ఖర్చు చేసింది. ఈ నిధులను రెవిన్యూ లోటు కింద భర్తీచేయాలి. రాష్ట్ర విభజన వల్ల 58.32శాతం జనాభా విభజిత ఆంధ్రప్రదేశ్‌కురాగా, కేవలం 46శాతం రెవిన్యూ మాత్రమే దక్కింది. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 9శాతం జానాభా ఉన్న హైదరాబాద్ నగరంను కోల్పోవడంద్వారా ఆ నగరం నుంచి అందే 38శాతం రెవిన్యూను కోల్పోయాం. తర్వాత వచ్చిన కోవిడ్.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గణనీయంగా దెబ్బతీసింది. దాదాపు రూ. 33,478 కోట్ల మేర ఆదాయం కోవిడ్ కారణంగా రాకుండాపోయింది. కోవిడ్ నివారణా, చికిత్సలకోసం మరో రూ. 7,130 కోట్ల రూపాయలను అదనంగా ఖర్చు చేయాల్సిన అనివార్య పరిస్థితులు తలెత్తాయి. 15వ ఆర్థిక సంఘం కేటాయింపులు కూడా రాష్ట్రానికి తగ్గడం మరొక ప్రతికూల పరిణామం. గత ప్రభుత్వం హయాంలో అదనపు రుణాలకు అనుమతిచ్చారు. ఇప్పుడు ఆ అదనపు రుణాలకు సరిపడా... రాష్ట్ర రుణపరిమితుల్లో కోత విధిస్తామని అంటున్నారు. దీనివల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుంది. విధించిన రుణ పరిమితిని మించి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ రుణాలు తీసుకురాలేదు. ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని రుణాల పరిమితిని సవరించాల్సిందిగా కోరుతున్నాం. తెలంగాణ డిస్కంలు రూ. 6,455.76 కోట్ల రూపాయలను ఏపీ జెన్‌కోకు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రాన్ని విభజించిన నాటినుంచీ జూన్ 2017 వరకూ తెలంగాణ డిస్కంలకు చేసిన విద్యుత్ పంపిణీకి సంబంధించి ఈమొత్తాన్ని ఇవ్వాల్సి ఉంది. ఈ డబ్బును ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను. ఈమేరకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాం. తీవ్ర రుణభారాన్ని ఎదుర్కొంటున్న ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు తమ ఆర్థిక నిర్వహణకోసం ఈ డబ్బు చాలా అవసరం.

## ఇమ్రాన్ ఖాన్‌కు ఎన్నికల కమిషన్ షాక్

(మొదటిపేజీ తరువాయి)

ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని ప్రభుత్వంపై పాకిస్థాన్ పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం ఆదివారం తిరస్కరణకు గురైంది. వెంటనే పార్లమెంటును రద్దు చేయాలని, మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని ఇమ్రాన్ ఆ దేశాధ్యక్షుడు అరిఫ్ అల్వీకి సిఫారసు చేశారు. కాసేపట్లోనే నేషనల్ అసెంబ్లీని రద్దు చేసినట్లు అల్వీ ప్రకటించారు. అవిశ్వాస తీర్మానాన్ని డిప్యూటీ స్పీకర్ తిరస్కరించడం రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు ఆరోపించాయి. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ జరుగుతోంది. ఎన్నికల కమిషన్ అధికారి ఒకరిని ఉటంకిస్తూ పాకిస్థాన్ మీడియా తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఎన్నికలను మూడు నెలల్లోగా నిర్వహించడం సాధ్యం కాదు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ, ముఖ్యంగా ఖైబర్ పఖ్తూంక్వాలో నియోజకవర్గాలు పెరగబోతుండటం, జిల్లా, నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితాలను తయారు చేయడం ప్రధాన సవాళ్ళు. ఎన్నికల నిర్వహణకు కనీసం ఆరు నెలలు అవసరం. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియకు చాలా సమయం పడుతుంది. అభ్యంతరాలను తెలియజేయడానికి ఒక నెల సమయం ఇవ్వాలని చట్టం చెప్తోంది. ఎలక్షన్ మెటీరియల్‌ను సేకరించడం, బ్యాలట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సిబ్బందికి శిక్షణనిచ్చి, నియమించడం వంటివాటికి కూడా సమయం అవసరమవుతుంది. వీటన్నిటికీ బిడ్‌లను ఆహ్వానించి, తనిఖీ చేసి, ఖరారు చేయడానికి కూడా సమయం పడుతుంది. 1 లక్ష పోలింగ్ స్టేషన్లకు ఈ ఏర్పాట్లు చేయవలసి ఉంటుంది. ఎన్నికల చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం, ఎన్నికల షెడ్యూలును నాలుగు నెలల ముందుగా ప్రకటించవలసి ఉంటుంది. బలూచిస్థాన్ లోకల్ గవర్నమెంట్ ఎన్నికలు మే 29న జరుగుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అదేవిధంగా పంజాబ్, సింధ్, ఇస్లామాబాద్ లోకల్ గవర్నమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతోంది.

## సల్లూరి అనిల్ దంపతుల సామాజిక సేవా దృక్పథం అభినందనీయం

చీరాల, ఏప్రియల్ 5, ప్రజాపాలన : వైసిపి 31వవార్డ్ ఇంచార్జ్ సల్లూరి అనిల్ కుమార్ దంపతుల సామాజిక సేవా దృక్పథం అభినందనీయమని, వైసీపీ యువనేత కరణం వెంకటేష్ బాబు అన్నారు.సల్లూరి అనిల్ ఆధ్వర్యంలో కారంచేడు గేటు సెంటర్ లో చలివేంద్రం ప్రారంభోత్సవ కార్య క్రమానికి, ముఖ్యఅతిథిగా వైసిపి యువనేత కరణం వెంకటేష్ బాబు, విశిష్టఅతిథిగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి అమృతపాణి,గౌరవ అతిదిగా మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు,లు హాజరు అయ్యారు. చలివేంద్రాన్ని ప్రారంభించి, తొలుత మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో వైసిపి నాయకులు బండికళ్ల నరేష్, నూనె శేఖర్, దారారాజారావు, కుందుర్తి ప్రభాకర్ రావు, బల్లాపల్లిెంకట్రావు, బోయిన మోష, పేక భీమయ్య,గొట్టిపాటి కమలాకర్ రావు, వాసిమల్ల సాల్మన్, రాయపూడి ఇన్నయ్య, నారాయణ, పూర,దేని,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7న నరసరావుపేట రానున్న సీఎం జగన్

### శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 7వ తారీకు ఉదయం 10 గంటలకు నరసరావపేట రానున్నారని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం పర్యటన వివరాలు వివరించారు. సీఎం ఢిల్లీ పర్యటన నేపథ్యంలో 6 న జరగాల్సిన వాలంటీర్లు సన్మాన కార్యక్రమం 7న జగరనున్నట్లు స్పష్టం చేశారు. ఎస్ఎస్ఎన్ కళాశాల మైదానంలో హెలిప్యాడ్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ స్టేడియంలో సభా ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమానికి మంత్రులు పెద్దిరెడ్డి , బొత్స సత్యనారాయణ తో పాటు ఇతర ప్రముఖులు రానున్నారు అని తెలిపారు. వాలంటీర్లు. అధికారులు, సచివాలయం సిబ్బంది అందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. దయచేసి అందరూ 9.30 కు స్టేడియం లో ఉండాలని కోరారు. పాసుల విధానం ఏమి లేదని స్పష్టం చేశారు. వీఐపీ మార్గం ఏదైతే ఉందో.. %టూచీ% కాలేజ్ రోడ్డు, మల్లమ్మ సెంటర్, సత్తెనపల్లి రోడ్డు, స్టేడియం మార్గంలో ఎవరు వచ్చే ప్రయత్నం చేయవద్దు అని సూచించారు. గేట్ నంబర్ 2 నుంచి అందరూ లోనికి రావాలని కోరారు. విశాలమైన పార్కింగ్ తో పాటు.. వీలైనంత ఎక్కువ మందిని స్టేడియం వద్ద దింపి వెళ్లేలా ఏర్పాటు చేశామన్నారు. సీఎం జగన్ పల్నాడు జిల్లా ఏర్పడిత తరవాత.. మొట్టమొదటిసారి నరసరావుపేటకు రావడం జరుగుతున్న నేపథ్యంలో.. పల్నాడు ప్రజలు అంతా సీఎం కి ధన్యవాదాలు తెలపాలి అని కోరారు. 56 ఏళ్ల కలను నెరవేర్చిన వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఏప్రిల్ 5(ప్రజాపాలన ప్రతినిధి) : స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త,భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతిని పురస్కరించుకునిలి ఆయన చిత్ర వటానికి పులలమాలలు వేసి,కొద్ది నిమిషాలు మౌనం పాటించి,ఘన నివాళులు అర్పించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . బలహీన వర్గాలు వారికి అభ్యున్నతిని సాధించటానికి,సమాజంలో వారికి సమానత్వాన్ని కల్పించడానికి బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి చేసారు అని తెలిపిన ఎస్పీ. బడుగు వర్గాల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన లిఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్లి అనే సంస్థను స్థాపించడంలో బాబు జగ్జీవన్ రామ్ గారు కీలక పాత్ర పోషించారని అన్నారు. 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా నియమింపబడి,ప్రత్యేక బంగ్లాదేశ్ ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేశారని అన్నారు. నరసరావుపేటలోని స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, డీఎస్పీ విజయ భాస్కర్ , సీఐలు,ఎస్సైలు పాల్గొన్నరు.

# సమసమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త బాబు జగజ్జీవన్ రామ్



నరసరావుపేట.ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :సమసమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ గారు అని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు కొనియాడారు.మంగళవారం నాడు బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ దూరదృష్టితో,దీర్ఘకాలిక ప్రణాళికా రచనలతో తిరుగులేని నాయకుడు బాబు జగ్జీవన్ రామ్.స్వతంత్ర భారతావని తొలి దళిత ఉప ప్రధాని. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన దళిత నాయకుడు. అంటరానితనం నిర్మూలించడానికి కృషి చేసిన వారిలో ప్రముఖుడని పేర్కొన్నారు. దళితుల సామాజిక రాజకీయ హక్కుల కొరకు ధైర్యంగా వాధించిన వ్యక్తి. బాబూజి చిన్నతనం నుంచే కులవివక్షను రూపుమాపేందుకు కృషి చేసారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెరికల రాయప్ప,చితిరాల బాలు,మాబు, బాషా,నాగూర్,బంగారం,నగవరపు ప్రసాద్ మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాల పై ఉక్కుపాదం: సీఐ శరత్ బాబు



పొన్నూరు ఏప్రిల్05 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు అర్బన్ స్టేషన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాల పై ఇకనుండి ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిందని పొన్నూరు అర్బన్ సీఐ .శరత్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి, ఖైని గుట్కా, గ్యాంబ్లింగ్ వివిధ మారక ద్రవ్యాల కార్యకలాపాలపై 24 గం :లు నిఘా ఉంచేందుకు జిల్లా ఉన్నతాధికారులు నూతనంగా పది మంది సిబ్బందిని నియమించిందని పేర్కొన్నారు. వీరు పట్టణంలో ప్రత్యేక నిఘాతొ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దృష్టిసారించి నిందితులను అరెస్టు చేసేందుకు విస్తృత అధికారాలు ఉన్నాయని తెలిపారు. పట్టణ ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్న ప్రదేశాలను పోలీసులకు తెలియచేసి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్, షేక్ హసీమ్ లు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పల్నాడు కలెక్టర్ శివ శంకర్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట ఏప్రిల్ 5(ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ , నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పులమాల వేసి నివాళులు అర్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నామని కలెక్టర్ శివ శంకర్ తెలిపారు. అందరి సమక్షంలో జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. బీహార్ లోని ఒక మారుమూల ప్రాంతాల్లో పుట్టి.. నెహ్రూ గారి కేబినేట్ లో మంత్రిగా మొదలై ఉప ప్రధాని స్థాయికి వెళ్లిన ఆయన కృషిని అందరం ఆదర్శంగా తీసుకావాలని అన్నారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. బాబూ జగ్జీవన్ రామ్ గారి 114వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది అన్నారు. అతి పేద కుటుంబంలో జన్మించి అనేక కేంద్ర మత్రి పదవులు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రావిడెంట్ ఫండ్ ను తీసుకొచ్చిన తొలి వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ ని కొనియాడారు. దళితుల సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం కోసం పోరాటం చేసారని కీర్తించారు.రాష్ట్రంలో కూడా ఆయన సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని గౌరవ సీఎం పాలన సాగిస్తున్నారు అని అన్నారు. ఐదుగురు దళితులకు డిప్యూటీ సిఎం పదవులు ఇవ్వడం కాకుండా హెూం మంత్రిగా దళిత మహిళకు ప్రాధాన్యత కలిపించిన ఏకైక వ్యక్తి జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో కందుల యత్రా , మల్లెల అశోక్ బాబు , గాబ్రియేల్ , సుజాత పాల్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

### బాబూ జగ్జీవన్ రామ్ చూపిన బాట ఆచరణీయం: ఎమ్మెల్సీ ఎండి రుహుల్లాలి



విజయవాడ ,ప్రజాపాలన ప్రతినిది: జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. డా.జగ్జీవన్ రామ్ గారి 114 వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానా హాఫిజుల్లాతో కలిసి అజిత్ సింగ్ నగర్ లూనా సెంటర్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల హక్కుల కోసం బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. దేశ ఉప ప్రధానిగా, నాలుగు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా సేవలు అందించి, కార్మిక, వ్యవసాయ, రక్షణ, రైల్వే, కమ్యూనికేషన్స్ సహా పలు మంత్రిత్వ శాఖలలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచనలో తనదైన విలక్షణ పాత్ర పోషించారన్నారు. ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలకు పునరంకితం అయ్యే విధంగా 2012 లో నాటి ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని డివిజన్ లో ఆవిష్కరించుకోవటం జరిగిందన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, ప్రజా నాయకుడిగా జగ్జీవన్ రామ్ ప్రజలకు ఎల్లకాలం గుర్తుండిపోతారని తెలిపారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే.. ఆయనకి మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ నడిచిన బాట, అనుసరించిన విధానాలు, చూపిన సంస్కరణ మార్గాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆ మహనీయుడు కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. ఇదే సందర్భంలో స్థానిక కమ్యూనిటీ హాల్ నందు దళిత సోదరసోదరీమణులు తక్కువ ఖర్చుతో ఘనంగా వేడుకలు నిర్వహించుకునే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా మాట్లాడుతూ..లి దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్ రామ్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. లిడిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి మాట్లాడుతూ..లి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ అని.. ఆయన వేసిన బాటలు బావితరాలకు మార్గదర్శకమన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా పేదలకు పండ్లను పంపిణీ చేశారు.

# రాజమహేంద్రి మహిళా కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి: రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతి చిన్న వయసులోనే కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా చేశారని మరియు రవాణా, కమ్యూనికేషన్, రైల్వే, వ్యవసాయం, రక్షణ శాఖలను అతి సమర్ధవంతంగా నిర్వహించారు. ఉపప్రధానిగా కూడా చేశారని అన్నారు. 30 ఏళ్ళ కేంద్రమంత్రిగా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారని అన్నారు. 1986 జూలై 7న జగ్జీవన్ రామ్ గారు తుది శ్వాస విడిచారని అన్నారు. 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కడ కూడా చెడ్డపేరు లేకుండా ప్రత్యర్థుల చేత కూడా శభాష్ అనిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రవీణ, ఎం.కె.ఎస్. ప్రసాద్ మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# యమ్ ఎస్ పి అండ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి



నరసరావుపేట.ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :యమ్ ఎస్ పి %డ% ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకను నరసరావుపేట టౌన్ ఇన్చార్జ్ గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేట టౌన్ లో గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూల మాలతో ఘనంగా జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా నాయకులు గుండాల ఆనంద మాదిగ. రాములు మాదిగ. నరసరావుపేట ఇంచార్జ్. మల్లవరపు బాబు మాదిగ. నరసరావుపేట టౌన్ ఇన్చార్జి. గుండాల నగేష్ మాదిగ. నరసరావుపేట మండలం నాయకులు అచ్చయ్య మాదిగ. రావినూతల కోటేశ్వరావు మాదిగ. మస్తాన్ మాదిగ. సోషల్ మీడియా ఇంచార్జ్. నూనె చంటి మాదిగ. గుండాల రవి కిరణ్ మాదిగ. మాదిగ యువసేన నాయకులు. బుదల జానీ మాదిగ. జాన్ మాదిగ. కోటీ మాదిగ. కోటి మాదిగ. మధు మాదిగ. శంకర్ మాదిగ. విజయ్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబూ జగజ్జీవన్ రాం: చిర్ల



రావులపాలెం ( ప్రజాపాలన ప్రతినిధి) :స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం అణగారిన వర్గాల వారికి సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని ఆయన 114 జయంతి సందర్భంగా రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ అణగారిన వర్గాల ఉన్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బాబూజీ అని ఆయన గొప్ప సంఘ సంస్కర్త, భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటూ వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేనివని, భారత వ్యవసాయ మంత్రిగా పనిచేసి దేశంలో హరిత విప్లవం, వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన అందించిన సహకారం ఎనలేదనిదని అంతటి మహనీయుని జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

# పశుసంర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 5.(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా కేంద్రంలోని నరసరావుపేటలోని పెద్ద చెరువు 3వ లైన్ లో పశుసంర్ధక శాఖ జాయింట్ డైరక్టర్ ఆఫీస్ ను శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా వెటర్నరీ కంపౌండ్ అంతా డెవలప్ చేసి మంచి సెంటర్ చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు అంతా జిల్లా లోనే ప్రజలకు మంచి సేవలు అందించాలి అని కోర్టు. కొత్త జిల్లాగా ఏర్పాటైన తర్వాత బాధ్యత మరింత పెరిగిన తరుణంలో బాగా పని చేసి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.కార్యక్రమంలో పసు సంవర్ధక శాఖ జేడీ కాంతారావు.. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT ఛైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమనందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.సీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ చీరాల | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 06, ఏప్రిల్ 2022

## కౌలున్నది, రైతున్నాడు... సాయమే లేదు!

మనకు తిండి పెట్టే భారాన్ని మోస్తున్నది రైతైతే, వ్యవసాయాన్ని, భూ యజమానిని కలిపి మోస్తున్నది కౌలు రైతు. 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జగన్ ప్రభుత్వం కౌలు రైతును కాపాడేందుకు కొత్త చట్టం తెస్తున్నదని, పాత చట్టాలను రద్దు చేయనున్నదని తెలుసుకున్న వెంటనే 'ముసాయిదా బిల్లును' సంపాదించి అధ్యయనం చేసాం. కొండ నాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్నట్లుగా ఈ కొత్త ముసాయిదా బిల్లు ఉందని అర్థమైంది. ఈ కొత్త ప్రతిపాదిత చట్టం (బిల్లు) ఏ విధంగా కౌలు రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే అవకాశం ఉన్నదో వివరిస్తూ ఒక వినతిపత్రం తీసుకొని అమరావతిలోని సచివాలయానికి పరిగెత్తాం. ఇద్దరు మంత్రులను, పలువురు సీనియర్ అధికారులను కలసి సోదాహరణంగా వివరించాము. అందులో పలువురు మా అభిప్రాయాలతో 'లో గొంతుకలో' పూర్తిగా అంగీకరించారు. కాని ఏ ఒక్కరికీ అధిదేవత చెవిలో చెప్పే అవకాశం ఆవగింజంత్కెనా లేదని మాకు అర్థమయ్యింది. తర్వాత బిల్లు చట్టమ్కె కూర్చుంది. 2019కి ముందు ఉన్న రెండు కౌలు రైతు చట్టాలను ప్రభుత్వం రద్దు చేసి ముచ్చటగా మూడవ చట్టం తీసుకు వచ్చింది. దాని పేరు 'ఆంధ్రప్రదేశ్ పంటసాగుదార్ల హక్కుల చట్టం'. ఈ చట్టం అమలులోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్న సందర్భంలో రైతు స్వరాజ్య వేదిక (ఆర్.ఎస్.వి.) 9 జిల్లాలకు చెందిన 31 గ్రామ పంచాయితీలలో 3855 మంది కౌలు రైతులను స్వయంగా కలుసుకొని, వీలునుబట్టి క్షేత్రస్థాయిలో అధికారులను, భూ యజమానులను కూడా కలుసుకొని జరిపిన అధ్యయన నివేదికను ప్రజల ముందు, ప్రభుత్వం ముందు ఉంచింది. ఈ నివేదిక గురించి చెప్పేముందు, కొద్దిగా నేపథ్యం తెలుసుకోవడం అవసరం. వ్యవసాయమంటే ప్రకృతితో ప్రత్యక్షంగా భాగమ్కె చేసే ఉత్పత్తి ప్రక్రియ. ప్రకృతిలో వచ్చే ప్రతి మార్పు, కదలిక వ్యవసాయంపై ప్రభావం చూపిస్తాయి. విత్తనం భూమిలో నాటిన నుండి పంట ఇంటికి వచ్చే మధ్యలో ఏమ్కెనా జరగవచ్చును. పంటను నేల నుంచి తీసాక దానిలో రైతుకు ఏం వస్తుంది, ఏమి రాదు, ఎంత మిగులుతుంది, ఎంత తగులుతుంది ఇవన్నీ మార్కెట్లు, సమాజ స్థితిగతులు నిర్ణయిస్తుంటాయి.వ్యవసాయాన్ని నిలబెట్టడానికీ, కాపాడటానికి (కేంద్ర, రాష్ట్ర) ప్రభుత్వాలు వివిధ రూపాల్లో ఇచ్చే సహాయాలు ఎవరికి చేరాలి: 1. భూమిపై ఆస్తి హక్కు కలిగి వుండి, దానిపైనే వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న రైతులు. 2. తమ భూమిని తాము వ్యవసాయం చేయకుండా కౌలుకు ఇచ్చి కౌలు పొందుతున్న భూ యజమానులు. 3. ఇతరుల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులు. ప్రభుత్వాలు, బ్యాంకులు వ్యవసాయానికి ఇచ్చే సహాయ సహకారాలు ఈ మూడు విభాగాల్లో ఎవరికి అందాలన్నది ప్రశ్న? ఈ విభాగాల్లో ఒకటవ, మూడవ విభాగం రైతులకు కొన్ని ఉమ్మడి సమస్యలు ఉన్నాయి. వారికి వడ్డీలేని లేదా తక్కువ వడ్డీకి పెట్టుబడి కావాలి. ప్రకృతి అనుకూలించకపోయినా, వ్కెపరీత్యాలు సంభవించి నష్టాలు వస్తే సహాయం కావాలి. ఆరుగాలం కష్టించి పండించిన తరువాత తమ కష్టానికి సరైన ప్రతిఫలం, అంటే పంటకు గిట్టుబాటు ధర కావాలి. ఈ ఉమ్మడి సమస్యలతో బాటు మూడవ రకం రైతుల్కెన కౌలు రైతులపై ఉండే అదనపు భారం భూయజమానికి కౌలు (అద్దె) చెల్లించవలసి ఉండటం. వ్యవసాయానికి సహాయం అంటే వ్యవసాయం చేసే వారికి సహాయమని గాక భూ యజమానికి సహాయమని ప్రభుత్వాలు అనుకుంటే అప్పుడు ఈ మూడవ రకం కౌలు రైతుకు ఎలాంటి సహాయం అందదు. ఎందుకంటే అతను/ ఆమె వ్యవసాయదారే గాని భూ యజమాని కాదు. ఆచార్య రాధకృష్ణ కమిషన్ అంచనా ప్రకారం రాష్ట్రంలో 24.25 లక్షల కౌలు రైతులు ఉన్నారు. ఇందులో 6.19 లక్షల రైతులు స్వంత భూమి లేని కౌలురైతులు. 18లక్షల మంది ఉన్న స్వంత భూమి సరిపోక, దానితో బాటు కౌలుకు భూమి తీసుకొని వ్యవసాయం చేస్తున్న వారు. మన రాష్ట్రంలో 60.73లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉంటే అందులో 27.15లక్షల హెక్టార్లను కౌలు రైతులే సాగు చేస్తున్నారు. సులువుగా చెప్పాలంటే 100 ఎకరాల వ్యవసాయ భూమిలో 44 ఎకరాలను కౌలు రైతులే సేద్యం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చే రైతు భరోసా, బ్యాంకులు ఇచ్చే వడ్డీలేని పంట ఋణాలు, పంటల బీమా, ప్రకృతి వ్కెపరీత్యాలలో పరిహారం, ఇతర సబ్సిడీ సదుపాయాలు కౌలు రైతులకు అందాలా వద్దా? అవి అందాలంటే ఏం చెయ్యాలి? రెండు చట్టాలను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదార్ల హక్కుల చట్టం ఈ సమస్యను పరిష్కరించిందా!పాత చట్టాలను రద్దు చేయవచ్చు. కొత్త చట్టాలను తీసుకురానూవచ్చు, తప్పు లేదు. కాని ఆ కొత్త చట్టం పాత వాటికంటే మెరుగైన ఫలితాలు ఇవ్వాలి కదా. గ్రామాలలో కౌలు రైతులు ఉంటారు. కాని రికార్డుల్లో వారు కనిపించరు. ప్రభుత్వం నుంచి ఏ సహాయం కావాలన్నా రికార్డు అవసరం. కౌలు రైతు వద్ద ఆ రికార్డు లేదు, ఉండదు, ఉండనివ్వరు. వ్యవసాయం చేయని భూ యజమాని అద్దె (కౌలు) కోసం భూమిని కౌలు రైతుకు ఇస్తాడే గాని ఆ మాటను కాగితంపై రాసి ఇవ్వడు. ఎందుకంటే, అలా రాసి ఇస్తే రేపు కౌలు రైతు ఆ పత్రం ఆధారంగా తన ఆస్తి హక్కును కాదంటాడేమోనని భయం. ఈ భయానికి కారణం 1956 ఆంధ్రప్రదేశ్ రక్షిత కౌలుదారి చట్టం. ఈ భయాన్ని అధిగమించడానికి 1956 చట్టం రద్దు చేయకుండానే 2011లో భూ అధీకృత సాగుదార్ల చట్టం తీసుకువచ్చారు. భూ యజమానితో సంబంధం లేకుండా గ్రామసభలో కౌలుదార్లను గుర్తించి వారికొక ధృవపత్రం (కార్డు) ఇస్తారు. దాని ఆధారంగా ఆ కౌలు రైతు వ్యవసాయానికి ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలు పొందవచ్చు. ఈ ధృవపత్రం కౌలు రైతుకు కౌలుకు తీసుకున్న భూమిపై ఎలాంటి లీగల్ హక్కులను ఇవ్వదు. న్యాయస్థానాల ముందు అదసలు సాక్ష్య పత్రంగా పనికిరాదు. ఈ 2011 చట్టం ద్వారా అంచనా వేసిన కౌలు రైతులలో నూటికి 18 మంది వరకు ధృవ పత్రాలు పొందగలిగారు. 2019 కొత్త చట్టం వచ్చాక అంచనా వేసిన కౌలు రైతులలో ధృవపత్రం (గుర్తింపు కార్డు) పొందిన వారు 2019లో నూటికి ఆరు, 2020లో ఎనిమిది, 2021లో తొమ్మిదిమంది కౌలు రైతులు మాత్రమే. 2011 చట్టం ఉన్నప్పుడు 1956 రక్షిత కౌలుదారీ చట్టం రద్దు కాలేదు, నిలిచే ఉంది. 2019 చట్టం మాత్రం 2011 చట్టాన్ని, 1956 నాటి చట్టాన్ని రద్దు చేసింది. అయినా కౌలు రైతుల గుర్తింపు కార్డుల మంజూరులో ప్రగతి లేదు. సరికదా, 2019కు ముందుకంటే దిగజారింది. ఇందుకు కారణం ఏమిటి? ఆ చట్ట నిర్మాణంలోనే ఉన్న లోపం. చట్టం బిల్లు రూపంలో ఉన్నప్పుడే చెప్పాము, ఖాతరు చేయలేదు.ఒక కౌలు రైతుకు ధృవపత్రం ఇవ్వాలంటే 2011 నాటి చట్టం ప్రకారం ప్రతిపాదనను గ్రామసభ ముందు పెడితేచాలు. భూ యజమాని (లిఖిత) అనుమతి అవసరం లేదు. కాని 2019 చట్టం ప్రకారం భూ యజమాని లిఖిత అనుమతి తప్పనిసరి. 1956 రక్షిత కౌలుదారీ చట్టాన్ని రద్దు చేసేసాం గనుక వ్యవసాయం చేయని భూకామందులు ఎగరేసుకుంటూ వస్తారని, తమ కౌలుదారులకు ధృవపత్రాలు ఇవ్వడానికి అంగీకరిస్తూ సంతకాలు పెడతారని ప్రభుత్వం అనుకుంది. ఆంధ్రప్రదేశ్ పంట సాగుదార్ల హక్కుల చట్టం 2019 ముసాయిదా బిల్లుగా ఉన్నప్పుడు మేము ఒక అధినాయకునికి ఏం చెప్పామంటే, మీ మంత్రులు, మీ పార్టీ శాసన సభ్యులందరూ వ్యవసాయం చేయని భూ యజమానులే, కౌలుకు ఇచ్చిన వారే. కనుక ఒక కార్యక్రమం పెట్టి మీరందరూ నిరంభ్యంతర పత్రాలు రాసి ఇవ్వండి. మిగిలిన వారికి మంచి సందేశం వెల్తుందని ఒక ఉచిత సలహా ఇచ్చాం. ఆయన 'హిహీ' అంటూ అక్కడి నుండి జారుకున్నారు.

# రిజిస్ట్రేషన్‌కు ముందు విధిగా భూ సర్వే





తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నది. ఐటి రంగంలోనూ, పారిశ్రామిక రంగంలోనూ తెలంగాణ సాధించిన, సాధిస్తున్న పురోగతి విదితమే. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించడం వలన వ్యవసాయ రంగం కూడా బాగా అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రైతుబంధు వంటి పథకాలు రైతులకు కొంత ఉపశమనాన్ని ఇస్తున్నాయి. రైతు బీమా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరం. ధరణి పోర్టల్ ద్వారా పారదర్శకత వచ్చింది. భూముల రిజిస్ట్రేషన్ అధికారాలను మండల రెవెన్యూ అధికారులకు ఇవ్వడం కూడా మంచి పరిణామమే. ఇంత చేసినప్పటికీ తెలంగాణ భూ పరిపాలనా వ్యవస్థలో కొన్ని మౌలిక సమస్యలున్నాయి. వాటిని గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే తెలంగాణను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడం సాధ్యం కాదు. సేత్వారు, గ్రామపటం లేదా నక్ష, టిప్పన్లు చాలా కీలకమైన రికార్డులు. ఇవి ప్రతి గ్రామానికి ఉండాలి. 10,696 గ్రామాలకు గాను 5,109 గ్రామాలకు సేత్వార్లు లేవు. అవి లేనప్పుడు ఒక భూమి ప్రభుత్వ భూమా, పట్టా భూమా, పోరంబోకా అనే విషయం తెలియదు. 182 గ్రామాలకు పటాలు లేవు. ట్రావర్స్ సర్వే చేయనందువలన చాలా గ్రామ పటాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. 39,41,652 టిప్పన్లు ఉండాలి. కాని 30,06,474 మాత్రమే ఉన్నాయి. ఈ రికార్డులన్నింటినీ జిల్లా స్థాయిలో భూమి రికార్డుల ఆఫీసులో బస్తాలలో భద్రపరుస్తారు. బస్తా అంటే బట్టతో కట్టిన మూట. రికార్డులు సాధారణమైన కాగితాల మీదనే రాశారు. 30 ఏళ్ల తర్వాత కొత్త సెటిల్‌మెంటు వస్తుందని అప్పట్లో భావించి ఉండవచ్చు. వంద సంవత్సరాలుగా అవసరమైన ప్రతిసారీ బస్తాని విప్పి మళ్లీ మూటకట్టడం వలన కాగితాల నాణ్యత తక్కువగా ఉండటం వలన రికార్డులు పూర్తిగా శిథిలమైనాయి. 2003-2008 మధ్య కాలంలో ఈ రికార్డులను స్కానింగ్ చేసి భద్రపరిచేందుకు గట్టి ప్రయత్నమే జరిగింది. కాని స్కానర్‌లో పెట్టడానికి పుస్తకాలు కుట్లు విప్పడం వల్ల రికార్డులు కొంత దెబ్బతిన్నాయి. స్కాన్ చేసినప్పటికీ కోర్టులు ఒరిజినల్ రికార్డు కావాలని అడుగుతాయి. మణికొండ జాగీరులోని 1654 ఎకరాలు ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఆ భూముల విలువ 50 వేల కోట్లకు పైనే ఉంటుంది. ఒరిజినల్ రికార్డులు లేకపోతే అత్యంత విలువైన ప్రభుత్వ భూములను రక్షించడం దాదాపు అసాధ్యం. మరో పెద్ద సమస్య ఏమిటంటే తెలంగాణలో పోరంబోకు భూములకు టిప్పన్లు లేవు. టిప్పన్‌లో కొలతలు ఉంటాయి. అవి ఖచ్చితంగా ఉంటాయి. ప్రభుత్వ, పోరంబోకు, అటవీ ప్రాంతాల నుండి భూమి శిస్తు రాదు కాబట్టి సర్వే ఖర్చుని తగ్గించుకోవడం కోసం అప్పట్లో అటువంటి భూములను సర్వేచేయాల్సిన ఆవశ్యకత లేదని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఇప్పటికీ తెలంగాణలో ప్రభుత్వ, పోరంబోకు భూములకు టిప్పన్లు లేవు. టిప్పన్లు లేకుంటే ఆ భూములకు రక్షణ లేనట్టే. కొంత మంది కబ్జాదారులు ప్రభుత్వ, పోరంబోకు భూములకు అనుకుని ఉన్న తమ పట్టా భూములకి సంబంధించిన టిప్పన్లను చించివేసి డిమార్కేషన్ (హద్దుల నిర్ణయం) కోసం దరఖాస్తు చేస్తారు. టిప్పన్లు ఉండవు కాబట్టి లోపభూయిష్టమైన గ్రామ పటం ఆధారంగా సర్వే చేయించుకుని ప్రభుత్వ, పోరంబోకు భూములను తమ పట్టా భూమిలో కలుపుకుంటారు. తెలంగాణలో ప్రభుత్వ భూముల కబ్జాకి ప్రధాన ప్రక్రియ ఇది. రాయదుర్గం గ్రామంలోనే రికార్డులకీ, క్షేత్రస్థాయిలో స్థితికీ ప్రభుత్వ భూమి విస్తీర్ణంలో కొన్ని వందల ఎకరాల వ్యత్యాసం ఉంది. దాన్ని బట్టి సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. పట్టా భూముల టిప్పన్లు శిథిలావస్థలో లేకున్నప్పటికీ వాటిలో చాలా సమస్యలున్నాయి. అవి చదువుకున్న వాళ్లకి కూడా అర్థం కావు. టిప్పను మీద సర్వే నెంబరు ఉండదు. చాల్తా నంబరు అని ఒక సీరియల్ నంబరు ఉంటుంది. కొలతలు రూపాయలు, అణాల్లో ఉంటాయి. రూపాయి అంటే 11 గజాలు పొడవు, 32 లింకులు కలిగిన ఒక గొలుసు పొడవు. అణా అంటే 2 లింకులు. అంకెలు, అక్షరాలు తెలుగు, మరాఠీ, మోడీ, ఉర్దూ లిపిలో / పద్ధతుల్లో ఏ పద్ధతిలోనైనా ఉండవచ్చు.గత 30 సంవత్సరాలుగా సర్వే లేకుండానే నోషనల్ (ఊహాత్మక) సబ్ డివిజన్స్‌ని సృష్టించి పట్టాదారు పాసుబుక్కులు లక్షల సంఖ్యలో జారీ చేశారు. ఆ సబ్ డివిజన్లని పహాని, ఆర్ఓఆర్ 1బిలోకి ఎక్కించారు. నోషనల్ సబ్ డివిజన్స్ నిబంధనలకు విరుద్ధం. పాసుబుక్కులో ఒక సర్వే నెంబరు ఉంటే, ఆ రైతు వేరే సర్వే నెంబరులో ఖాస్తు చేస్తూ ఉంటాడు. కొంతమంది భూమిపై ఎలాంటి స్వాధీనం, అనుభవం లేకుండానే పాసుబుక్కుని కలిగి ఉంటారు. వాళ్ల దగ్గర భూమి కొన్నవాళ్లు వాటికి భూమి హక్కుల్లో ఆధారంగా ఋణాలు ఇచ్చిన బ్యాంకులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. భూముల విలువలు ఆకాశానికి చేరుతున్న నేపథ్యంలో ఏవిధమైన సర్వే గాని, తనిఖీ గాని క్షేత్ర స్థాయిలో నిర్వహించకుండా జారీ చేసిన పాసుబుక్కుల వలన అనేక వివాదాలు తలెత్తుతున్నాయి. భారీ సంఖ్యలో నకిలీ పాసుబుక్కులు కూడా ఉన్నాయి. మరో ప్రధాన సమస్య ఏమిటంటే తెలంగాణలో సర్ఫెఖాస్, దివానీ (ఖల్సా), యినాం, జాగీరు, కౌలుదారీ, సాదా బయనామా, దేవాదాయ, వక్ఫ్, గిరిజన, ఆర్ఓఎఫ్ఆర్ (అడవి) పోడు, భూదాన్, అటవీ, అసైన్‌మెంటు, సీలింగు లాంటి వివిధ రకాల భూములున్నాయి. వీటికి సంబంధించి చాలా తగాదాలున్నాయి. ఒక్కో రకం భూమికి ఒక్కో చట్టం ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఒక భూమికే చాలా చట్టాలు వర్తిస్తాయి. ఒక్కో చట్టం కింద తగాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగం (వివిధ స్థాయిల అధికారులు లేదా ట్రిబ్యునళ్ళు) ఉంటుంది. అనేక సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయి. మణికొండ జాగీరు వివాదం మారేడ్‌పల్లి, మహేంద్రహిల్స్ సర్వే నెంబరు 74 వివాదం, హఫీజ్‌పేట, జాగీరు భూముల వివాదాలు ఇలాంటి సమస్యలకు ప్రధాన తార్కాణం. హెచ్ఎండిఏ వేలం వేసిన ప్రభుత్వ భూముల విషయంలోనూ వివాదాలు తలెత్తాయి. పై నేపథ్యాన్ని పరిశీలిస్తే ప్రభుత్వం సదుద్దేశంతో కొన్ని పనులు చేసినప్పటికీ భూ పరిపాలన, భూమి రికార్డులు నిర్వహణ సవ్యంగా ఉన్నాయనుకుంటే పొరపాటే. అసలు మన దేశంలో భూముల రిజిస్ట్రేషన్ల వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. తెలంగాణ కూడా మినహాయింపేమీ కాదు. రిజిస్ట్రేషను సమయంలో భారీగా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీని ప్రజలు చెల్లిస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ వలన కొనుగోలుదారునికి ఎలాంటి భద్రత లభించడం లేదు. పట్టా భూమి సర్వే నంబరుతో రిజిస్ట్రేషను చేసి పక్కనున్న ప్రభుత్వ పోరంబోకు భూములను కొనుగోలుదారులకు అప్పగించవచ్చు. అమ్మిన తర్వాత కూడా అదే భూమిని మరో కొనుగోలుదారునికి అమ్ముకున్న కేసులు కోకొల్లలు. రిజిస్ట్రేషన్ కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో ఉన్న అంశమైనప్పటికీ కేంద్రం ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు తీసుకురావడానికి ఆస్కారం ఉంది. 1907లో హైదరాబాద్ భూమి శిస్తు చట్టం వచ్చింది. ఇది సమగ్రమైన చట్టం. అందులో రెవెన్యూ, సర్వే అంశాలు రెండూ సమన్వయం చేయబడ్డాయి. 1958లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన సర్వే సరిహద్దుల చట్టాన్ని తెలంగాణ ప్రాంతానికి వర్తింపచేశారు. 1971లో ఉమ్మడి రాష్ట్రానికి ఆర్ఓఆర్ చట్టం వచ్చింది. ఈ చట్టం రావడంతో 1907 చట్టం మరుగునబడిపోయింది. రెవెన్యూకి, సర్వేకి సమన్వయం 1958 నుండి లేకుండాపోయింది. ఆర్ఓఆర్‌కి, సర్వేకి ఒక సమీకృత చట్టాన్ని చేయవలసిన అవసరం ఉంది. ఆర్ఓఆర్ చట్టం వ్యవసాయ భూములకే పరిమితం. వ్యవసాయేతర భూములలో కూడా హక్కులను గుర్తించేందుకు వీలు కల్పిస్తూ ఆర్ఓఆర్ చట్టాన్ని సవరించవలసిన అవసరం ఉంది. భూపరిపాలనను మెరుగుపరచడానికి క్రింద పేర్కొనబడిన చర్యలను తీసుకుంటే బాగుంటుంది. 1) ప్రభుత్వ భూములన్నింటినీ సర్వే చేసి టిప్పన్లు తయారు చేయాలి. 2) టిప్పన్లు లేని పట్టా భూములకు కూడా సర్వే చేసి టిప్పన్లు తయారు చేయాలి. 3) ఉన్న టిప్పన్లను ఆధునికీకరణ చెయ్యాలి. కొలతలు మీటర్లు, సెంటీమీటర్లలో ఉండాలి. అంకెలు, అరబిక్ (అంతర్జాతీయ) పద్ధతిలో ఉండాలి. అక్షరాలు తెలుగు, ఉర్దూలో ఉండాలి. అక్షాంశ రేఖాంశాలు ప్రతి మూలకి ఉండాలి. ఒరిజినల్ టిప్పన్లలో తప్పులుంటే క్షేత్రస్థాయిలో పరిశీలన లేదా సర్వే నిర్వహించి సరిదిద్దాలి. 4) స్వాధీన అనుభవం ఆధారంగా ప్రతి పట్టా సర్వే నెంబరులోని భూమిని సర్వే చేసి తదనుగుణంగా పహాని, 1బి రికార్డులను సవరించాలి. 5) అసైన్‌మెంట్, సీలింగ్, భూదాన్, గిరిజన భూములను సర్వే చేసి అనర్హులను తొలగించి, అర్హులకు హక్కులు కలిగించాలి. 6) టిప్పన్ల ఆధునికీకరణకు, ప్రభుత్వ భూముల కొత్త టిప్పన్లకు, పహానీ / ఆర్ఓఆర్ 1బి రికార్డుల సవరణకు ఎంజాయ్‌మెంట్ ప్రకారం చేసే ఫోడి లేదా సబ్ డివిజన్ సర్వేకి చట్టబద్ధత కల్పిస్తూ రెవెన్యూ సర్వే అంశాలకు 1317 ఫసలీ హైదరాబాద్ భూమి శిస్తూ చట్టం లాగా ఒక సమీకృత చట్టాన్ని తీసుకురావాలి. 7) సర్వే చేయనిదే ఏ భూమినీ రిజిస్ట్రేషన్ చేయకూడదు. కర్ణాటకలో సర్వే తప్పనిసరి చేశారు. 8) వారసత్వంగా వచ్చిన భూములు పంచుకున్న భూముల విషయంలోనూ, సర్వే చేయకుండా ధరణి పోర్టల్‌లో ఎలాంటి మార్పులు చెయ్యకూడదు. 9) వ్యవసాయేతర భూములను ఆర్ఓఆర్ చట్టం పరిధిలోకి తీసుకురావాలి. 10) బిహార్ తరహాలో ఒక చట్టం చేసి భూమికి సంబంధించిన అన్ని వివాదాలను సివిల్ కోర్టు అధికార పరిధి నుండి తప్పించి ఒక డివిజన్ స్థాయిలో ఉండే డిప్యూటీ కలెక్టరుకు అప్పగించాలి. వివిధ రెవెన్యూ కోర్టులు ట్రిబ్యునల్ పరిధిలో ఉన్న అన్ని వివాదాలను పరిష్కరించే బాధ్యత ఈ డిప్యూటీ కలెక్టర్‌కే అప్పగించాలి. చట్టాల ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించాలి. రిజిస్ట్రేషన్ల శాఖ కేంద్ర ప్రభుత్వం, ఐఆర్‌డిఏ సహకారంతో టైటిల్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కొనుగోలుదారులు కొనే ఆస్తికి బీమా భద్రత కల్పించాలి.

# సూర్యుడు - బాలుడు



బాలుడు :
మా నీటిని మాయ చేస్తావు
మా యేటిని యెండబెడతావు
నువ్వెందు కక్ష కడతావు?
నువ్వెందుకు శిక్ష వేస్తావు?

సూర్యుడు :
మీ నీటిని మూటలు కడతాను
మీ యేటికి ఊటలు పెడతాను
వాన కూనలను పంపించి
మీ మేనుకు స్నానం చేస్తాను!

బాలుడు :
మా గొంతులెండిపోతున్నాయి
మా నూతులింకుపోతున్నాయి
మా పంటలెండి పోతున్నాయి
మా వంటలాగి పోతున్నాయి

సూర్యుడు :
మీ చెంతకు మేఘాలొస్తాయి
మీ నూతులు నింపిపోతాయి
మీ పంటలు యింటికి వస్తాయి
కడుపు మంటను చల్లార్చేస్తాయి

బాలుడు :
గొడుగులు చేతికి యిస్తావు
పిడుగులునే కురిపిస్తావు
మాడు పగలగొడతావు
మా గూడు చెదర గొడతావు

సూర్యుడు :
ఎండకు గాలి సుడులు తిరిగినా
చెట్టుకు బిక్ష పెడతాను
పచ్చని పందిరి వేస్తాను
నులివెచ్చని దుప్పటినౌతాను!

బాలుడు :
ఆకాశంలో దీపంగా
ఆరని మారని దీపంగా
దిన సగభాగం కనిపిస్తూ
దోబూచులాడుతావెందులకు?

సూర్యుడు :
అడవులు నాశం చేసారు
ముడిచమురు మంటలను వేసారు
ప్లాస్టిక్కు పదేపది వాడారు
నా కిరణాల శక్తినే పెంచారు

బాలుడు :
నిజమే నిజమే మా తప్పిదమే
నీరు, గాలి కలుషితమే
పర్యావరణం విష సమమే
పాటిస్తామిక జాగ్రతమే!

– కిలపర్తి దాలినాయుడు

## స్టాండింగ్ కమిటీ బర్రె కొండ బాబు ఆధ్వర్యంలో బత్తిన సుబ్బారావు వర్ధంతి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:వై. ఎస్. ఆర్. సి. పి. సీనియర్ నాయకులు శ్రీ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి విచ్చేసి రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ సెంటర్ లో గల బత్తిన సుబ్బారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేదవానికి ఆ రోజుల్లో బత్తిన సుబ్బారావు ఇళ్ల స్థలాలు ఇప్పించే వారు రు అందుకే ఆయన ప్రతి పేదవాని గుండెల్లో చెరగని ముద్ర వేశారు అని అన్నారు. మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ బర్రె కొండబాబు బత్తిన సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ క్వారీ మార్కెట్ సెంటర్లో బత్తిన సుబ్బారావు విగ్రహం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం బత్తిన సుబ్బారావు జయంతి మరియు వర్ధంతి లను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నా నని చెబుతూ బత్తిన సుబ్బారావు పేద, బడుగు, బలహీన వర్గాలకు చేసిన మేలుని గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, జ్యోతిరావు పూలే విగ్రహానికి, కాన్షీరామ్ విగ్రహానికి, డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసినారు. ఈ కార్యక్రమంలో గుడాల ప్రసాద్, గుడాల అనంతలక్ష్మి, గారా చంటిబాబు, అన్నపూర్ణ రాజు, బిల్డర్ చిన్నా, డి. సురేష్, డి. మంగ, ఆదిలక్ష్మి, కుమార్, డి. సత్యనారాయణ, అను యాదవ్, వల్లూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం స్థానిక జాంపేటలో గల చర్చిపేట నందు భారత దేశ మాజీ ఉపప్రదాని బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి డాక్టర్ మాధవి లత.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ సామాజిక న్యాయం, విపత్తుల సమయంలో వాటిని ఎలా అధిగమించాలనే లక్ష్యంతో బాబు జగజ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. నాలుగు దశాబ్దాల పాటు మంచి పార్లమెంటియన్ గా వివిధ హోదాల్లో అత్యుత్తమ సేవలు అందించారని కలెక్టర్ అన్నారు. వారు చేసిన మంచి పనులను భావితరాలకు అందించే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేసి సిహెచ్. శ్రీధర్, ఆర్డీవో ఎస్ మల్లిబాబు, రూడా చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పి ఎన్ వి సత్యనారాయణ, పి వి డి ప్రసాద్, స్థానిక నాయకులు కాటం రజినీకాంత్, ఎం నాగేశ్వరరావు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలి: ఎం ఆర్ పి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ



నరసరావుపేట . ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి.) : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఎమ్మార్పీఎస్ ఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . బాబు జగ్ జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు నరసరావుపేట పల్నాడు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పల్నాడు రోడ్ లోని జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ కేంద్రంమంత్రి వర్గములో 25సంవత్సరాలు పైగా క్యాబినెట్ మంత్రిగా ఉన్నప్పుడు పారిశ్రామిక రంగాల వైపు అడుగులు వేస్తున్న దళితులను అణిచివేయబడుతున్న రోజుల్లో ఎందరో దళిత పారిశ్రామికులకు,చిన్న తరహా వ్యాపార వాణిజ్య సంస్థలకు పర్మిషన్లు ల లో ప్రధాన పాత్రపోషించారు. ఆయన సేవలు మరువ రానివ్వని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మురళి దాస్, టౌన్ అధ్యక్షులు నందిగం ప్రసంగి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు దాతలు ముందుకు రావాలి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన, ప్రతినిధి : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పాదచారుల దాహార్తి తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. 30వ డివిజన్ బుడమేరు వంతెన మధ్యకట్ట సెంటర్ వద్ద స్వర్గీయ మల్లాది వేంకట సుబ్బారావు గారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం, మినరల్ వాటర్ ఫిల్టర్ ను నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జానారెడ్డితో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతానికి వందలాది మంది వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, నగర ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అలాగే ప్రధాన కూడళ్ల వద్ద, రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సామంతకూరి దుర్గారావు, అంజూరి సత్యనారాయణ, పినగాడి ముత్యాలరావు, వేమూరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సంసిద్ధులు కండి



రాజమహేంద్రవరం రూరల్ : ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తూర్పుగోదావరి జిల్లా వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. మాధవీలత మాట్లాడుతూ, సోమవారం 4వ తేదీ నుంచే తూర్పుగోదావరి జిల్లాలో పరిపాలన వ్యవస్థ ప్రారంభించడం జరిగిందన్నారు. మీమీ శాఖల కార్యకలాపాలు ప్రారంభించడంలో మరో ఆలోచన కు తావులేదని, రాబోయే సోమవారం నాటికి ప్రతి కార్యాలయం పూర్తి స్థాయిలో విధుల్లో భాగస్వామ్యం కావాల్సిందే అన్నారు. చెప్తాను, చేస్తాను అని మాట రాకుండా కలెక్టర్ ఆలోచన సరళిని అర్థం చేసుకోని పనిచెయ్యలన్నారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించడంలో ప్రతి ఒక్కరి ఆలోచన సరళి ఒకటే అయిఉండాలని ఆమె తెలిపారు. ఒక చారిత్రాత్మక మైన ఘట్టంలో మీరు కూడా ఒక గుర్తింపు కలిగి ఉంటారన్న విషయం గుర్తించి అంకిత భావంతో పనిచెయ్యాలని కలెక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. ఆశావహ దృక్పథం తో కలిసి ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో 2వ స్థాయి అధికారులు గా పనిచేస్తున్న మీకు జిల్లా అధికారి హోదా రావడం జరిగిందని, అందుకు అనుగుణంగా భాద్యతలు స్వీకరించి, మీ పనితనాన్ని నిరూపించుకోవాల్సి ఉందన్నారు. ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల్లో సిబ్బంది కేటా యింపులు జరిగాయని, రాబోయే 24 గంటల్లో ఆయా సిబ్బంది విధుల్లో చేరేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయాల పేర్లు తో కూడిన బోర్డులను, అధికారి, సిబ్బంది పేర్లు తో బోర్డులను శాశ్వత పద్దతిలో ఏర్పాటు చెయ్యాల్సి ఉందన్నారు. ఇకపై వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన కార్యాలయాలను తనిఖీ చేస్తానని, నిర్వహణ కి, పరిశుభ్రత కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళలు కోసం ప్రత్యేక మౌలిక సదుపాయాల ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం డివిజన్ పరిధిలో పనిచేసే సిబ్బంది 98 శాతం మంది నూతన జిల్లాలో విధులు నిర్వహించేందుకు నియమించడం జరిగిందని కలెక్టర్ కె. మాధవీలత తెలిపారు. హద్దులు మారాయి కానీ భాద్యతలు మరలేదన్న విషయం గుర్తుంచు కోవాల్సి ఉందన్నారు. విధుల్లో, బాధ్యతల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించనని, తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయని ఆమె హెచ్చ రించారు. పని విషయంలో ఎటు వంటి మినహాయింపూలు ఉండవన్నారు. వివిధ కార్యాలయా లకు సంబం ధించిన సిబ్బంది కేటాయింపులు, ఆఫీస్ మెటీరియల్ తరలింపు, పరికరాలు వంటి అంశాలపై నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. మీ మీ శాఖల ద్వారా మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు పంపాల్సి వొస్తే తక్ష ణమే నివేదిక సమర్పించాలన్నారు. స్పందన కార్యక్రమం ప్రతి సోమ వారం ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తప్పనిసరి గా సమయపాలన పాటించాలని, జిల్లా స్థాయి అధికారే హాజరు కావాల్సి ఉందన్నారు. 19 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని, వారే జిల్లా కలెక్టర్ కు మౌత్ పీస్ గా (నోరు చెవులుగా) వ్యవహరించాలన్నారు.సమావేశానికి హాజరుకాని పలువురు అధికారుల వివరణ కోరాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఎస్. మల్లి బాబు, పాల్గొన్నారు.

# వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్: మంత్రి పేర్ని నాని



మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం, మరోవైపు సామాజిక సమానత్వం కోసం పోరాడి వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) కొనియాడారు. మంగళవారం ఉదయం ఆయన స్థానిక 28 వ డివిజన్ ఒగీసు పేటలో బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయన బాబూ జగ్జీవన్‌రామ్ నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. పలువురు నాయకులతో కలిసి ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఎదురయ్యే సమస్యలపై పోరాడాలని, అణగారిన వర్గాల కోసం బాబూ జగ్జీవన్‌రావ్ అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు స్వతంత్ర భారత్‌ను సామాజిక స్థితిగతులకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో బాబు జగ్జీవన్‌రామ్ కృషి ఎంతో ఉందని, వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి బాబూజిగా ప్రసిద్ధుడని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారని అన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు బాబు జగ్జీవన్ రామ్ఎన్నికయ్యారని ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని ప్రశంసించారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ కలలు గన్న సమసమాజం కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తోందని, ఆ మహనీయుల స్ఫూర్తితో మనమందరం ఐక్యమత్యంతో పనిచేయాలనీ విద్య ద్వారానే తలరాతలను మార్చుకోగలమని భావి తరాలకు హితబోధ చేయాలనీ మంత్రి పేర్ని నాని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఎస్సి కమీషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శనేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సి కమీషన్ ఛైర్మెన్ విక్టర్ ప్రసాద్ అన్నారు.

## మోర్చా ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ 114 వ జయంతి



మంగళగిరి,ప్రజాపాలన ప్రతినిధి : ఈరోజు మంగళగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ 114 వ జయంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్ వద్ద గల వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా బాబు జగజ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే సామాజిక అవగాహనతో ఎదిగారని అన్నారు.రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ ఎంత ఉన్నతమైన ఆశయాలతో ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొక్క నరసింహారావు నరసింహారావు గారు మాట్లాడుతూ దళిత జాతి ముద్దు బిడ్డ బాబు జగజీవన్ రామ్ అని వారి బాటలో పయనిస్తున్నమని భారతీయ జనతా పార్టీ ద్వారా దళిత వర్గానికి ఏ విధంగా అనేక సంక్షేమ పథకాలు భారత ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల జాన్ బాబు ఎస్సీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ కార్యదర్శి వారు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ గారి 114 వ జయంతి కార్యక్రమంలో పాల్గొనటం దళిత బిడ్డలుగా మేమందరం గర్విస్తున్నామని భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ దళితుల అభ్యున్నతి కోసం ముద్ర యోజన స్కీమ్ లో అవకాశాలను కల్పించారని దళిత ప్రజలందరూ గమనించాలి. దళిత సోదరులు గమనించాలని దళిత అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లో ఓ బి సి మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కోయిల కారు రాకేష్ జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్ జిల్లా కిసాన్మోర్చా ఉపాధ్యక్షులు తొలి శ్రీనివాస రావు రాష్ట్ర రక్షా దళ్ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు గారు రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు బుల విజయ రాఘవ మంగళగిరి రూరల్ జనరల్ సెక్రటరీ మారెళ్ళ సాంబశివరావు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్ష మాదాల వెంకట కృష్ణ గారు ఓబిసి జనరల్ సెక్రెటరీ మొండి వీరబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్నూరు వైసీపీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు



పొన్నూరు ఏప్రిల్05 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య సూచనల మేరకు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వైసిపి సీనియర్ నాయకుడు బొద్దులూరి రంగారావు అధ్యక్షతన బాబు జగ్జీవన్ రాయ్ 114వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మ లీల మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశగా పయనిస్తూందని అన్నారు. స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ప్రభుత్వం ద్వారా మరింత వేగంగా కుల మతాలకు అతీతంగా సుపరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బొనిగల వేణు ప్రసాద్ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రూతు రాణి, మాజీ కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి



బాపట్ల ప్రజా ప్రధాన ప్రతినిధి: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ఐపిఎస్ గారు డా. బాబు జగ్జీవన్ రావ్ 111వ జయంతి కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా అద్దంకి సర్కిల్ ఆఫీస్ లోని బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నేటి తరానికి బాబు జగ్జీవన్ రావ్ ఆదర్శనీయుడని, అనగారిన వర్గాల ఈ పరీక్షకు గురవుతున్న తరుణంలో సామాజిక న్యాయం, సమాన కోసం నిస్వార్థ పోరాటం లతో ప్రజలకు ఎనలేని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అంటరానితనం వంటి అనేక సాంఘిక దురాచారాలను రూపుమాపటం లో తన వంతు కృషి చేశారన్నారు. ఆ నాటి క్విట్ ఇండియా ఉద్యమం, శాసన నొల్లంఘన ఉద్యమాల్లోనూ గాంధీజీ గారితో కలిసి ఆయన అడుగు వేశారు అని వివరించారు. అలాంటి గొప్ప నాయకుడు, స్వతంత్ర సమరయోధుడు స్మరించుకోవడం మనందరి గర్వకారణం అన్నారు. ఆదర్శనీయమైన మహోన్నత వ్యక్తి నుంచి మానవతావాదం, స్థితిస్థాపత వంటి స్వప్నాలను అలవర్చుకుని సమాజం కోసం మానవత్వం కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ శ్రీకాంత్, అద్దంకి సీఐ యం. రాజేష్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, అద్దంకి ఎసై కమలాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెనమకూరు గ్రామంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్05: తోట్లవల్లూరు మండలం,పెనమకూరు గ్రామం లిస్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించి అనంతరం గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తదుపరి దివంగత నేత జన నేత డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు..

## సర్పంచ్ పద్మకుమారి ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



పెనుగంచిప్రోలుఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య స మరయోధులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి కృషి చేసిన వ్యక్తి మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారుఅంబేద్కర్ ఆలోచ నలను తొలినాళ్లలో సక్రమంగా అమలు చేసింది జ గ్జీవన్ రామ్ మాత్రమేనని అన్నారు. . "ఉప ప్రధానిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పనిచేశారని తెలిపారు. ఎన్నో కష్టాలు పడి బాబు జగ్జీవన్ రామ్ పోరాటం చే శారన్నారు. బతుకు, చదువు కోసం ఆయన చిన్న తనం నుంచి పోరాటం చేశారని, ఎన్నికల్లో ఓటమి ఎ రుగని నాయకుడు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు.అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఎన్నో పోరాటాలు చే శారని, కార్మిక, వ్యవసాయ శాఖల్లో ఎన్నో సంస్కరణ లు తీసుకొచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బడిశా పాపారావు వార్డు సభ్యులు, కాకనిపద్మ యూత్ నాయకులు వేల్పుల రాము, ముండ్ల పాటి శ్రీకాంత్,కర్ల గోపయ్య గుర్రాల పండు వేల్పుల అజయ్,పంచాయితీసిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి బాబు జగ్జీవన్ రామ్: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఏప్రిల్05 (ప్రజా పాలన ప్రతినిధి) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రాయ్ ఆదర్శాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని అందుకే బాబు జగ్జీవన్ రాయ్ దేశ నేతలకి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు.పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలంచెరువులోపాలెం గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్గిజవన్ రాయ్ 114 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు.అంబేద్కర్, జగ్గిజవన్ రావ్ ఆశయాలకు అనుగుణంగా మా ప్రభుత్వ పరిపాలన ఉంటుంది అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్రంలో 26 జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాబు జగజ్జీవన్ ఆశయాలకు అందరూ ఆశయాలను అందరూ పాటించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమానికి ముందు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ ఏప్రిల్ 05 (ప్రజా పాలన ప్రతినిధి): రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకొని రైతులు ఆర్థికంగా ఎదగాలని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు గారు అన్నారు. మండలంలోని వేల్పూరు సొసైటి కార్యాలయం నందు మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈకేంద్రాలను వినియోగించుకోని రైతులు పండించిన పంటలను మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. శనగలు ప్రభుత్వ మద్దతు ధర 5వేల 230/- రూపాయలని తెలిపారు. బహిరంగ మార్కెట్లో శనగలు దర 4300/- రూపాయలు గా ఉన్నదన్నారు. దాలారులకు అమ్మి రైతులు నష్టపోతున్నారని, ఇది గమనించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు గిట్టుబాటు ధరలు ప్రకటించారని తెలిపారు. ఈక్రాఫ్ చేయించుకున్న ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శావల్యాపురం సొసైటీ చైర్ పర్సన్ నాగులపాటి చెన్నయ్య గారు, సంబంధిత అధికారులు, వేల్పూరు గ్రామ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి: రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి ఏప్రిల్ 05 :మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రాం ఆశయాల సాధనకు కృషి చేయాలని రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్పోరేషన్ లోని రుడా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఉపప్రధానిగా కార్మిక శాఖ మంత్రిగా అనేక మంత్రి పదవులు నిర్వహించి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రాల్లో 26 జిల్లాలను ఏర్పాటుచేసి ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారని తెలిపారు. గతంలో ఏ పని జరగాలన్నా అధికారుల కోసం కాకినాడ వెళ్ళవలసి వచ్చేదని ప్రస్తుతం రాజమహేంద్రవరం లో కలక్టరేట్ ఏర్పాటు చేయడం వల్ల వెంటనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ రామ్మోహన్ రావు, రుడా సెక్రటరీ శైలజ రుడా ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్ పర్యటనకు భద్రతా ఏర్పాట్ల గురించి సమీక్ష



పల్నాడు జిల్లా .ఏప్రిల్ 5.(ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి జగన్ పర్యటనకు సంబంధించి భద్రత ఏర్పాట్ల గురించి సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ, ఇతర అధికారులు. ముఖ్యమంత్రి పర్యటన కొరకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాం – జిల్లా కలెక్టర్ .లిఏప్రిల్ 7 తేదీన నరసరావుపేట పట్టణములోని మునిసిపల్ స్టేడియం నందు జరగనున్న ముఖ్యమంత్రి పర్యటనలి కు సంబంధించి, హెలిప్యాడ్,సభా ప్రాంగణం వద్ద మరియు వీవీఐపి,వీఐపీలు ప్రయాణించే మార్గాలలో పోలీస్,రెవెన్యూ మరియు వివిధ శాఖల అధికారులు చేస్తున్న లిభద్రతా ఏర్పాట్లను పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఐఏఎస్ మరియు ఇతర అధికారులతో కలిసి సమీక్షించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ .అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా హెలిప్యాడ్ మరియు సభా ప్రాంగణం చుట్టు,వీవీఐపీలు మరియు వీఐపీలు ప్రయాణించే మార్గాలకు ఇరువైపుల కట్టుదిట్టంగా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులాను ఆదేశించారు. వీవీఐపీలు మరియు వీఐపీలు హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణానికి ప్రయానించునప్పుడు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పర్యటనకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ , ఎస్పీ. రవి శంకర్ రెడ్డి, జేసీ ,డీఎస్పీ లు, సీఐలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఘనంగా బాబు జగ్గజ్జివన్ రామ్ జయంతి వేడుకలు



పొన్నూరు ఏప్రిల్05 (ప్రజా పాలన ప్రతినిధి) :భారత దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాయ్ 114 వ జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణంలో ఆయా కార్యాలయాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పొన్నూరు పురపాలక సంఘము నందు కమిషనర్ డాక్టర్ యన్. రాధ ఆధ్వర్యంలో బాబు జగ్గజ్జివన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలతో ఆవిష్కరించిచారు. బాబు జగ్గజ్జివన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆమె కొనియాడారు. తెలియచేశారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ సిబ్బంది , సచివాలయం సిబ్బంది పాల్గన్నారు. అలానే పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో బాబు జగ్జీవన్ రాయి చిత్రపటానికి పట్టణ సి ఐ శరత్ బాబు, ఎస్సైలు ప్రసాద్, షేక్ హసీమ్ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా సీఐ శరత్ బాబు గుర్తు చేశారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు.

## గుడివాడలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్05: గుడ్ మెన్ పేట లో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో భాగంగా కృష్ణాజిల్లా రాష్ట్ర మాదిగ చర్మకారులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాళ్లూరి ప్రశాంత్ రాజు గుడ్మెన్పేట లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. గుడివాడ చర్మకారుల సంఘ అధ్యక్షుడు అద్దంకి మాణిక్యాలరావు నెహ్రూచౌక్లో బాబు జగ్జీవన్ రావ్ సంక్షేమ సంఘం మరియు అరుంధతి సేవా సంఘం వారు నిర్వహించిన బాబు బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ .. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం కావాలని ఆయన జీవితం ఈ దేశ యువతకు తెలిసేవిధంగా అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయనకు భారతరత్న ఇవ్వాలని వాడవాడలా ఆయన విగ్రహాలను పెట్టి ఆయన చరిత్రను గ్రామగ్రామాన తెలియజేయాలని ఆశిస్తున్నమని వారు మాట్లాడారు.

## శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్05: గుడివాడ పట్టణం గౌరీశంకర పురంలో వేంచేసియున్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు దేవస్థానంలో వేదపండితుల పర్యవేక్షణలో యజ్ఞయాగాదులను నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ప్రతిష్టించనున్న దేవతా మూర్తుల విగ్రహాలకు, కలశాన్ని ఊరేగించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆరో తేదీ బుధవారం ఉదయం 7 గంటల 35 నిమిషాలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తామని దేవస్థాన ఈవో నటరాజన్ షణ్ముగం తెలిపారు. ప్రతిష్ట వేడుకలు అనంతరం జరగనున్న అఖండ అన్నసమారాధన లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ధర్మకర్తల కమిటీ చైర్మన్ బండారు శ్యామ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## నెహ్రూచౌక్ సెంటర్లో దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్05: ఎమ్మార్పీఎస్, అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో గుడివాడ పట్టణం నెహ్రూచౌక్ సెంటర్లో దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గుడివాడ డిఎస్పి సత్యానందం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు , పలు రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు వేడుకల్లో పాల్గొని జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జయంతి కేక్ ను దళిత సంఘాల నేతలతో కలిసి డి.ఎస్.పి సత్యానందం కట్ చేశారు. గొప్ప ప్రజాస్వామిక వేత్త అయిన జగజ్జీవన్ రామ్, ప్రపంచానికే ఆదర్శవంతమైన పార్లమెంటేరియన్ అని డి.ఎస్.పి సత్యానందం కొనియాడారు.

## బాబు జగజ్జివన్ రావు 114 వ జయంతి



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్5: బాబు జగజ్జీవన్ రావు 114 వ జయంతి సందర్భంగా పామర్రు జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి శ్రీ తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.%అ% అలాగే పామర్రు లో నీ చాట్ల వాణి పురం దగ్గర బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పామర్రు మండలం అధ్యక్షులు శ్రీ గుంప గంగాధర్. రాపర్ల ఎంపీటీసీ సభ్యులుశ్రీ కూనపరెడ్డి సుబ్బారావు, చాట్ల శ్రీనివాసరావు. శ్రీకాంత్. వీర మహిళలు తాడిశెట్టి సంధ్య,పసుపులేటి యమునా,మంచాల అనిత, జనసైనికులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఘనంగా బాబు జగ్గజ్జివన్ రామ్ జయంతి వేడుకలు



పొన్నూరు ఏప్రిల్05 (ప్రజా పాలన ప్రతినిధి) :భారత దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాయ్ 114 వ జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణంలో ఆయా కార్యాలయాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పొన్నూరు పురపాలక సంఘము నందు కమిషనర్ డాక్టర్ యన్. రాధ ఆధ్వర్యంలో బాబు జగ్గజ్జివన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలతో ఆవిష్కరించిచారు. బాబు జగ్గజ్జివన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆమె కొనియాడారు. తెలియచేశారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ సిబ్బంది , సచివాలయం సిబ్బంది పాల్గన్నారు. అలానే పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో బాబు జగ్జీవన్ రాయి చిత్రపటానికి పట్టణ సి ఐ శరత్ బాబు, ఎస్సైలు ప్రసాద్, షేక్ హసీమ్ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా సీఐ శరత్ బాబు గుర్తు చేశారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు.

## జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ ఏప్రిల్5 ప్రజా పాలన ప్రతినిధి:భారత మా జీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 114వ అ జ యంతి కార్యక్రమాలు వాడవాడలా ఘనంగా నిర్వ హించారు. పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు , ముందుగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు , అనంతరం గాంధీ సెంటర్ లో దళిత చైతన్య వేదిక మరియు ఎ స్సీ ,ఎస్టీ బీసీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వ హించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ గా ,30 ఏళ్లపా టు కేంద్రమంత్రిగా – దేశానికి ఉప ప్రధానిగా ఎన్నో పద వులు నిర్వహించి పలు వ్యవస్థలో అనేక సంస్కరణ లు తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని , దళితుల– వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పా టుపడిన జగజ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని , ఆయన చూపిన బాటలో నేటి యువత ముందు కు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలు వురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,దళిత చై తన్య వేదిక సభ్యులు , ఎస్సీ–ఎస్టీ–బీసీ ఉద్యోగ సం ఘాల నాయకులు సీఐ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటం చే సిన సంఘ సంస్కర్త జగజ్జీవన్ రామ్: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు జగజ్జివన్ రావు 114 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీ సెంటర్ ప్రాంతం లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య పూలమాలవేసి ఘన నివాళి అర్పించా రు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసమసమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియా డారు. దూరదృష్టితో, దీర్ఘకాలిక ప్రణాళికా రచనలతో తిరుగులేని నాయకుడు బాబు జగ్జీవన్ రామ్. స్వతం త్ర భారతావని తొలి దళిత ఉప ప్రధాని. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. భారత పార్లమెంటులో 40ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వ హించిన దళిత నాయకుడు. అంటరానితనం నిర్మూ లించడానికి కృషి చేసిన వారిలో ప్రముఖుడని పేర్కొ న్నారు. దళితుల సామాజిక రాజకీయ హక్కుల కొరకు ధైర్యంగా వాధించిన వ్యక్తి. బాబూజి చిన్నతనం నుంచే కులవివక్షను రూపుమాపేందుకు కృషి చేసా రని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్లు, తెదేపా మహిళ నేతలు, తెదేపా దళిత నేతలు, దేశం నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

## ఈ ఎల్ ఆర్ పేరుతో కరెంటు కోతలు



కారంపూడి...ఏప్రిల్05...ప్రజాపాలన ప్రతినిధి:వేళాపాళా లేని అనధికారిక విద్యుత్ కోతలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని కారంపూడి నరమాలపాడు గాజువారిపల్లి గ్రామాల్లో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. గ్రామాలలో ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు విద్యుత్ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. సిబ్బంది మాత్రం వారి ఇష్టానుసారంగా విద్యుత్ కోతలు విధించడంతో వినియోగదారులు నానా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. ఎప్పుడు కరెంట్ ఇస్తారో ఎప్పుడు తీస్తారో అర్థంకాని పరిస్థితిలో ఉంది. కారంపూడి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఎలాంటి విద్యుత్ సమస్య రాకుండా ఉండేందుకు గతంలో అన్ని హంగులతో మంచి విద్యుత్ సామాగ్రిని ఏర్పాటు చేశారు. అయినప్పటికీ విద్యుత్ కోతలలో మాత్రం ఎలాంటి మార్పు కనపడలేదు.విద్యుత్ తిసేటప్పుడు సిబ్బంది సమయపాలన పాటించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. ప్రతి గ్రామంలో తగినంత విద్యుత్ సిబ్బంది ఉన్నప్పటికీ విద్యుత్ కోతలలో ఎలాంటి మార్పులు రాలేదని వినియోగదారులు విమర్శలు చేస్తున్నారు. చిన్నపాటి విద్యుత్ సమస్య ఉన్న ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో పూర్తిగా నిలిపివేసే పరిస్థితి నెలకొంది మరల వారికి దయకలిగినప్పుడు విద్యుత్ అందిస్తారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కారంపూడి మండలంలో అనధికారిక విద్యుత్ కోతలు మరలా పునరావతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా బా బు జగ్జీవన్ రామ్ 114 జయంతి వేడుకలు



జగ్గయ్యపేట ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి:మంగళ వారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ జ యంతి సంధర్భంగా పట్టణంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ పట్టణ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బా బు జగ్జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అవమానాల అనుభవాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి జగ గ్జీవ న్ రామ్ అని,సమాజంలో అణగారిన వర్గాల అభ్యు న్నతికి వారి సంక్షేమానికి కృషి చేసిన కృషివలుడు అని, సమాజంలో ఆసమానతులను రూపుమా పేం దుకు అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త అని, స్వాతంత్ర్య సమరయోధుడుగా దేశం కోసం ఆ హర్నిశలు పనిచేసి,స్వాతంత్ర్య భారతవనిలో ఉప ప్ర ధానిగా తన సేవలను అందించిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రావు గారని అటువంటి ఆయన ఆశయ సాధనకు మనందరం కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలోకెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభా కర్, పట్టణ వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్లు,మరియు వై సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పా ల్గొన్నారు.

## కొత్త జిల్లాల ఏర్పాటు పట్ల ఆమంచి ఆధ్వర్యంలో సంబరాలు



చీరాల, ఏప్రియల్ 5, ప్రజాపాలన : కొత్త జిల్లాల ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, చీరాల నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృషమోహన్ ఆధ్వర్యంలో, మంగళవారం చీరాల లో ర్యాలీ జరిగింది. ఈ సందర్బంగా నిర్వహించిన డప్పు ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. గడియార స్తంభం సెంటర్లోని, దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్సీపీ నేతలు కార్యకర్తలు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. చీరాల ఏఎంసి చైర్మన్ మార్పు గ్రెగోరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా నవశ కానికి నాంది పలికారన్నారు. ప్రత్యేకించి బాపట్ల జిల్లా ఏర్పాటుతో,చీరాలకు ఆర్డీఓ కార్యాలయం వచ్చిందని, జిల్లా కేంద్రం కూడా పదిహేను కిలోమీటర్ల దూరంలోనే ఉందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో చీరాల అభివృద్ధి కి కూడా అనేక అవకాశాలు ఏర్పడ్డా యన్నా రు. పార్టీ ఆదేశానుసారం, వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృషమోహన్ నేత ృత్వంలో,వారం రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని గ్రెగోరి తెలిపారు. కార్యక్రమంలో చీరాల జెడ్పీటీసీ ఆకురాతి పద్మిని, ఏఎంసి చైర్మన్ మార్పు గ్రెగోరీ,ఏ ఎంసి డైరెక్టర్లు కనపర్తి బజ్జి బాబు,విషుమొలకల సుబ్బారావు,కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం,పాపిశెట్టి సురేష్ నాయుడు, షేక్ రెహమాన్, షేక్ సిరాజ్,యంద్రపాటి సునీల్,ఉప్పులూరి విజయభాస్కర్ రెడ్డి,పండ్లూరి జగదీష్,మాజీ కౌన్సిలర్ శీలం శ్యామ్,కదలి జగదీష్,కాటా శివరామ ప్రసాద్,డేటా దివాకర్,కోటి దాస్,చదలవాడ మాధవరావు,ఇంతియాజ్,మిరియాల శ్రీనివాసరావు,గవిని అశోక్,కావూరి రమేష్ రెడ్డి,చెంభేటీ హరి,పి.డేవిడ్ కుమార్,దుడ్డు కోటేశవరరావు,పాపాబత్తుల తామస్ తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్: బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ ఏప్రిల్ 05(ప్రజాపాలన ప్రతినిధి): డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సంధర్భంగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి కార్యాలయం నందు డా: బాబు జగజ్జీవన్ రామ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం స్థానిక నరసరావుపేట రోడ్డు నందు గల డా: బాబు జగజ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి జాషువా కళా ప్రాంగణం నందు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సంధర్భంగా శాసనసభ్యుల వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ , ఆయన చేసిన పోరాటాలు ఇప్పటి తరానికి కూడా ఆదర్శప్రాయంగా నిలుస్తాయనడం అతిశయోక్తి కాదు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. దళిత దీన జనుల కోసం జీవితాంతం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్. అందరితోనూ ఆప్యాయంగా బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

## వినుకొండ రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




వినుకొండ ఏప్రిల్ 05(ప్రజాపాలన ప్రతినిధి): డిస్ట్రిక్ట్ గవర్నర్ కె ప్రభాకర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ వినుకొండ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ రోటరీ గవర్నర్. కె ప్రభాకర్, రోటరీ మాజీ గవర్నర్ జాస్తి రంగారావు, అన్నే రత్న ప్రభాకర్ రావు,2022-23 సంవత్సరం గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, హాజరై, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ నూతన కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయిం చారు.అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ కె, ప్రభాకర్ రావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా విద్య, ఆరోగ్యం, ప్రజలకు సమాజంలో ఉపయోగపడే సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు, అనంతరం నూతన కార్యవర్గాన్ని సభకు పరిచయం చేసి, రోటరీ క్లబ్ సభ్యులకు పిన్స్ బహూకరించి చాప్టర్ను అందజేయడం జరిగింది, అనంతరం నూతన రోటరీ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన ఆలా శ్రీనివాసరావు మాట్లాడుతూ వినుకొండ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి పలు సమాజ సేవ కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఎల్లప్పుడు అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. రోటరీ క్లబ్ కార్యదర్శిగా జి.నారాయణరావు, రోటరీ క్లబ్ ట్రెజరర్ గా పారెళ్ళ రమేష్, మరి కొంతమంది సభ్యులు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ న్యాయవాదులు తదితరులు హాజరై నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ వినుకొండ కార్యవర్గాన్ని అభినందించారు.

## పార్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా ఎ.బలరాం నియామకం



ఏప్రిల్,05 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ ఎ.బలరాం నియమితులయ్యారు. ఈ మేరకు (పార్స్) నేషనల్ కన్వీనర్ డా .కె .శివభాగ్య రావు బహుజన, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా ఎ.బలరాం ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు ఎ.బలరాం నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## ఎస్సీ కాలనీ రోడ్డు శరవేగంగా పూర్తి చేసినందుకు నాయకులను సన్మానించిన దళిత సంఘాలు



ఉయ్యూరు,ప్రజాపాలన ప్రతినిధి : బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉయ్యూరు బస్స్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన దిరిశం ప్రభాకరరావు చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం నందు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మెన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) వైస్ చైర్మెన్ సోలే సురేష్ బాబు కౌన్సిలర్ తెనాలి పద్మావతి ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ యమ్ నాయక్ జగ్జీవన్ రామ్ చిత్రపటముకి పులమాలతో నివాళులు అర్పించారు . అనంతరం ఉయ్యూరు బస్స్టాండు నుండి ఎస్సీ కాలనీకి వెళ్ళే రహదారిని వేగంగా పూర్తి నాణ్యత ప్రమాణాలుతో పూర్తి చేసినందుకు ఉయ్యూరు లిదళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ వైఎస్ఆర్ సిపి ఎస్సీ నాయకుడు కొక్కిలిగడ్డ ప్రదీప్ సంయుక్త ఆద్వర్యంలో చైర్మెన్ వల్లభనేని నాని వైస్ చైర్మెన్ సోలే సురేష్ కౌన్సిలర్ తెనాలి పద్మావతి లను ఘనంగా సన్మానించారు. వైస్ చైర్మెన్ సోలే సురేష్ బాబు మాట్లాడుతూ శాసనసభ్యులు కొలుసు పార్థసారథి సహకారంతో జెడ్పి రోడ్డు నుండి నగర పంచాయతీకి మర్పించి చైర్మెన్ నాని సహకారంతో పూర్తి చేయగలిగామని చైర్మెన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) మాట్లాడుతూ శాసనసభ్యులు సహకారంతో కాంట్రాక్టర్ అతివేగంగా రోడ్డు పూర్తిచేసినందుకు అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో దిరిశం జ్యోతిర్మయి యంజి రవి కుమార్ ఆర్టీసీ యంప్లాయిస్ నాయకులు కాట్రూరు సుధాకర్ వల్లురు రాజశేఖర్ ముప్పా లీలా ప్రసాద్ సురేష్ రమేష్ రామకృష్ణ సిహెచ్ శ్రీను రాము డివి రావు బాల కోటయ్య దళిత నాయకులు ఈడ్పుగంటి రాజా దేవరపల్లి శేఖర్ గుంజా శివరామకృష్ణ ఉండుగల బాలాజీ కవిత కెజియా నాగమణి తదితరులు పాల్గొన్నారు .

## బాబూజీ ఆదర్శ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబూజీ 115వ జయంతి వేడుకలు



అనంతపురం, 5 ఏప్రిల్, ప్రజా పాలన ప్రతినిధి: డా బాబూ జగజ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకల సందర్భంగా అనంతపురం నగరంలోని బాబూజీ విగ్రహంవద్ద ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. తొలుత జగజ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టపక కమిటీ పుల్లన్న, రామాంజనేయులు, దాసన్నగారి కృష్ణమూర్తి, చెన్నప్ప, రాజు మరియు ఆహ్వానితులుగా యమ్ హెచ్ సంఘం నాయకులు కేపీ నారాయణస్వామి ల ఆధ్వర్యంలో బాబూజీ విగ్రహానికి నిలువెత్తు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో వివక్షల నేదుర్కొని, సాధారణ వ్యక్తిగా సామాజిక సేవల్లో భాగస్వామిగా మొదలైన భవిత, అంచెలాంచెలుగా ఎదుగుతూ, రాజకీయాల్లో చేరి, ఎమ్మెల్యే స్థాయి నుండీ, ఎంపీగా వరుసగా 8 సార్లూ ఒకే నియోజకవర్గం నుండీ, విజయం సాధించి, ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఘనత బాబూజీకే దక్కిందన్నారు. అంతేగాక అతి పిన్నవయసులోనే కేంద్రమంత్రి గా పదవిని చేపట్టిన బాబు జగ్జీవన్ రామ్ని బేబీ మినిస్టర్ గా ముద్దుగా పిలిచేవారని, తొలి యుద్ధం సమయంలో వ్యూహాత్మకంగా అడుగులు వేసి విజయం సాధించారని, 50 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితంలో, పేదరికం నుండీ పెద్దరికం వరుకు, ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ నే దిక్కరించి, పోటీచేసి విజయం సాధించిన ఏకైక వీరుడని కొనియాడారు. ఈరోజు దేశమంతా బాబూజీ జయంతిని సమతా దివస్ గా జరుపుకుంటోంది. రాజ్యాంగరచన కమిటీలో ప్రముఖ పాత్ర వహించిన అట్టడుగు సామాజిక వర్గంలో జన్మించిన అసాధారణ యోధుడు బాబూజీకి "భారతరత్న " ఇచ్చి, వారి జాతీయతకు, దేశ భక్తికి నిదర్శనంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గంధం ప్రకాష్ బాబు, నేమకల్ రంగస్వామి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోరుతూ కలెక్టరేట్ వద్ద ఎ.పి.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా




గుంటూరు(ప్రజాపాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎ.పి.టి.ఎఫ్ ( 1938) గుంటూరు జిల్లా శాఖ ఆద్వర్యంలో భారీ ధర్నా ను చేశారు. మొదట మార్కెట్ సెంటర్ నందలి మహాత్మపూలే విగ్రహం నుండి నగరం పాలెం ,జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు,అక్కడ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఉపాద్యాయులు సి.పి.యస్ రద్దు చేయాలనీ భారీ ర్యాలీ నిర్వహించారు. పాత పెన్షన్ కొనగించాలనీ,ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతులను విలీనం చేయుటంను వెంటనే రాష్ట ప్రభుత్వం ఉపసంహరణ చేసుకోవాలనీ, పాఠశాల లలో ఆంగ్ల మీడియం తో పాటు తెలుగు మీడియం ను కూడా కొనసాగించాలనీ, ఉపాద్యాయులకు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు సి.యం.ఎఫ్.యస్ లో పెండింగ్ లో ఉన్న మొత్తం బకాయిలను వెంటనే మంజూరు చేయాలనీ, 2018 జులై తరువాత పదవీవిరమణ చేసిన ఉద్యోగుల, ఉపాద్యాయులు లకు గ్రాట్యుటి పెంపుదల వర్తింపు చేయాలనే వంటి డిమాండ్ లతో ప్లే కార్డులు,చేతబూని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ర ఉపాధ్యక్షుడు పివిజయానంద్,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు జి.వి.రాజు,కట్టే బోయిన నరసింహారావు, జిల్లా నాయకులు మేకల సుబ్బారావు పూర్వ అధ్యక్షులు యం.వి.ప్రసాద్,నాయుకులు పి.రమేష్,శివశంకర్ పిడియుస్ రాష్ట్ర అధ్యక్షుడు గనీరాజు,మహిళానాయుకులు పవిత్ర, నాగమణి,జిల్లా నాయుకులు సాయన్న, నాగరాజు,పద్మావతి మరియు జిల్లా లోని వివిద ప్రాంతాల నుండి ఎ.పి.టి.ఎఫ్ నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి:పి.గన్నవరం మండలప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్, ఆధ్వర్యంలో భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 115 వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఐ.ఇ.కుమార్, బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి తొలి దళిత ఉపప్రధానిగా పనిచేసి అనేకమైన ఉన్నత పదవులు చేపట్టిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావు గారని అటువంటి మహనీయుల జీవితాలను మరువరాదని తెలియజేశారు ఈ సందర్భంగా మమతా స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ మాట్లాడుతు దేశం కోసం దేశ ప్రగతి కోసం పేదరికంలో కూడా ఉన్నతమైన చదువులు చదివి దేశానికి ప్రగతి తెచ్చిన డాక్టర్ బాబ్జు జగజీవన్ రావు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావుపూలే వంటివారిని.నిరంతరము స్మరించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సాహితీ సమితి అధ్యక్షులు నేలపూడి రామకృష్ణ,సచివాలయ సెక్రటరీ కుంపట్ల పాల్ రాజ్. రామేశ్వరం శ్రీను, ఎండిఓ ఆఫీస్ సిబ్బంది.శ్రీనివాస్. గంగాధర్,శ్రీను.తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 114 వ జయంతి వేడుకలు



వినుకొండ ఏప్రిల్ 05(ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 114 వ జయంతి వేడుకలు జాషువా కళా ప్రాంగణంలో నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో,,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జీవిత చరిత్రపై వ్యాసరచన పై నిర్వహించిన పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి కి 3000 రూపాయలు, ద్వితీయ బహుమతి కి 2000 రూపాయలు ,తృతీయ బహుమతి కి వెయ్యి రూపాయలు, మెమెంటో మరియు ప్రశంసాపత్రం లను వినుకొం డ నియోజకవర్గం శాసనసభ్యులు అయినటువంటి బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది .అని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ అయినటువంటి కాకాని అప్పారావు , కో కన్వీనర్ , మాచర్ల బుజ్జి ఒక ప్రకటనలో తెలిపారు . ఈ ఉత్సవాల్లో వినుకొండ నియోజ కవర్గం మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ మన్నవ రవి, జిల్లా జాయింట్ సెక్రెటరీ , నాగమణి , మరియు శేఖర్ మాస్టర్ , జాన్స న్ , సుబ్బారావు , గాంధీ , రాజు , హిట్లర్ మాస్టర్ , స్వానోం , చిలకల జాన్ సుందర్ , పొలేష్ ,శంకర్ , వెంకటేష్ ఇంకా ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

## పొన్నూరు లో అగ్ని ప్రమాదం రెండు లక్షల ఆస్తి నష్టం



పొన్నూరు ఏప్రిల్05 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణంలోని మామిళ్ళపల్లి బస్టాండ్ కి ఎదురు ఉన్న శ్రీవెంకటేశ్వర జ్యూస్ షాప్ నందు మంగళవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. జ్యూస్ షాప్ లో ఉన్న ఫర్నిచర్ వివిధ రకాల కాయలు కాలి బూడిదయ్యాయి. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉ ందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. శ్రీ వెంకటేశ్వర భవన్ నిర్వాహకుడు అంబటి వెంకటేశ్వర రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాబుజగజ్జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్05: బారతదేశ ఉప ప్రధాని బాబుజగజ్జీవన్ రామ్ 114 వ జయంతి కార్యక్రమం గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య-నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక సుందరయ్య పార్కు వద్ద ఉన్న జగజ్జీ వన్ రామ్ విగ్రహానికి సర్పంచ్ సౌజన్యతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ సౌజన్య కేకును కట్ చేశారు. తీన్ మార్ డప్పుల వాయిద్యాల మధ్య కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగజ్జీ వన్ రామ్ దేశం కోసం ఎన్నో పోరాటాలు చేసారాని అన్నారు. అన్ని వర్గాల వారిని ఒక తాటి మీదకు తీసుకు వచ్చేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన సేవలు మరువలేనివి అని పేర్కొన్నారు. ఎమ్.ఈ.ఎఫ్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ లకు శాలువాలుతో ఘనంగా సన్మానించారు. అనంతరం తీన్ మూర్తి సెంటర్లో డా.బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఉపసర్పంచ్ పాలడుగు నాని, ఎన్.టి.ఆర్ కళా పరిషత్ నాయుకులు షేక్ మహ్మద్ అబ్దుల్ కలాం, జలసూత్రం రామ్మోహన్, తిరివీధి వెంకయ్య, కాసరనేని రంగబాబు, రాచేటి మురళి, పొలిమెట్ల జయరాజు, పాగోలు సురేష్, తాడిగడప రవి(మాస్టారు), షేక్ కరిముల్లా, రాబర్ట్ క్లైవ్, కలపాల వికాస్, ఎమ్.ఈ.ఎఫ్ నాయుకులు, కొల్లి రాజశేఖర్ , దేవరపల్లి విక్టర్ బాబు, మదర్ థెరిస్సా నాని, రాచేటి రూతమ్మ, యేలీషా, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ఎయిర్పోర్ట్ కి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాక



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 05:హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్ పోర్ట్ కి చేరుకున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పి.సి.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ గన్నవరం ఎయిర్ పోర్ట్ లో పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ కి బయల్దేరిన పవన్ కళ్యాణ్ నాదెండ్ల మనోహర్.

## కోనసీమలో ఘనంగా గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కోనసీమ, ఏప్రిల్,05 ప్రజాపాలన ప్రతినిధి: సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు, కోనసీమ జిల్లా రావులపాలెం మండలం దేవరపల్లి అరుంధతి పేట గ్రామం లో, కోనసీమ మాదిగ యువసేన అధ్వర్యంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ మట్ట వీరబాబు గౌడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎర్రగడ్డ రమేష్, యార్లగడ్డ జాను ,ఎర్ర సువర్ణ రాజు, సవరపు శేఖర్, ఆర్ యు మంచిలి జాను, సిరా నాగరాజు, పల్లెటూరి నాగబాబు, నాని బాబు, సవరపు యోహాను తదితరులు పాల్గొన్నారు.



## మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ కి సైన్ చేసిన రష్మికా.?



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి స్టార్ హీరోయిన్స్ లో యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్ట్రెస్ రష్మికా మందన్నాది ఒక ప్రత్యేక స్థానం అని చెప్పాలి. తన మొదటి సినిమా నుంచే మంచి ఫేమ్ తో ఆనతి కాలంలోనే భారీ ఆఫర్స్ అందుకొని ఇప్పుడు చాలా బిజీగా ఉంది. అయితే ఈరోజు ఈ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ బర్త్ డే కావడంతో సినీ వర్గాల్లో ఆమెకి విషెష్ వెల్లువెత్తుతుండగా ఇంకో ఇంట్రెస్టింగ్ టాక్ ఈమె లైనప్ పై బయటకొచ్చింది.దీని ప్రకారం అయితే రష్మికా ఇప్పుడు మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ కి సైన్ చేసినట్టు తెలుస్తుంది. తెలుగు మరియు తమిళ భాషల్లో అందులోని రెండు భాషలకి చెందిన ఇద్దరు స్టార్ హీరోల సినిమాకి ఓకే చెప్పినట్టు తెలుస్తుంది. అలాగే రానున్న రోజుల్లో ఇవి అనౌన్స్ కానున్నాయని వినికిడి. మరి ఆ సినిమాలు ఏంటో హీరోలు ఎవరో తెలియాల్సి ఉంది. ప్రస్తుతం అయితే రష్మికా పలు బాలీవుడ్ సినిమాలు మరియు తెలుగులో పుష్ప పార్ట్ 2 లాంటి భారీ సినిమాల్లో బిజీగా ఉంది.

## ఇంత టెన్షన్ ఇంకెప్పుడూ పడకూడదు బాబోయ్!




'సినిమా తీసిచూడు .. దానిని రిలీజ్ చేసి చూడు' అనే మాటను ఇండస్ట్రీపై అవగాహన ఉన్న వాళ్లంతా ఒప్పుకుంటారు. ఒక సినిమా అన్ని పనులను పూర్తిచేసుకుని లొకేషన్ కి వెళ్లేవరకూ నమ్మకం ఉండదు. ఇక ఆ సినిమా షూటింగు తరువాత మిగతా పనులను పూర్తిచేసుకుని విడుదలయ్యే వరకూ అంతే టెన్షన్ ఉంటుంది. ఈ లోగా ఎన్ని మార్పులు జరుగుతాయనేది ఇక్కడ చాలామందికి తెలుసు. ఇక ఇండస్ట్రీలో సెంటిమెంట్లకు కొదవేలేదు. మొదట సినిమా ఆగిపోయినా .. వాయిదాపడినా ఆ సినిమాకి పనిచేసిన వాళ్ల టెన్షన్ ఒక రేంజ్ లో ఉంటుంది.అలాంటి టెన్షన్ తాను ఒకసారి కాదు .. ఏడుసార్లు పడ్డానని 'గని' దర్శకుడు కిరణ్ కొర్రపాటి చెప్పాడు. వరుణ్ తేజ్ హీరోగా అల్లు బాబీ – సిద్ధూ ముద్ద నిర్మించిన ఈ సినిమాకి కిరణ్ కొర్రపాటి దర్శకత్వం వహించాడు. దర్శకుడిగా ఇది ఆయనకు మొదటి సినిమా. ఈ సినిమా బాక్సింగ్ నేపథ్యంలో రూపొందింది. వరుణ్ తేజ్ బాక్సర్ గా కనిపించనున్నాడు. ఈ సినిమా విడుదలకి ముస్తాబై చాలా రోజులైంది. అయితే పరిస్థితులు అనుకూలించకపోవడం వలన పలుమార్లు వాయిదాపడుతూ వచ్చింది. ఎన్నిమార్లు వాయిదా పడిందనేది ఎవరూ గుర్తుపెట్టుకోలేదుగానీ 7మార్లు వాయిదాపడటం జరిగిందని కిరణ్ కొర్రపాటి చెప్పాడు.కరోనా వలన .. కొన్ని ఇతర కారణాల వలన ఈ సినిమా 7 మార్లు వాయిదా పడింది. అలా వాయిదా పడిన ప్రతిసారి నేను చాలా మానసిక పరమైన ఒత్తిడికి లోనయ్యాను. ఈ సినిమా ఎప్పుడు విడుదలవుతుందో తెలియక విసిగిపోయాను. ఇలా విడుదల ఆలస్యం కావడం వలన నిర్మాతలపై భారం ఎక్కువ పడుతుందేమోనని ఫీలయ్యాను. అవసరమైతే ఓటీటీలో రిలీజ్ చేసేయమని నేనే చెప్పాను. ఇది థియేటర్లో చూడవలసిన సినిమా అనీ .. అందువలన వెయిట్ చేద్దామని నిర్మాతలే అన్నారు. అలాంటి నిర్మాతలు దొరకడం నిజంగా నా అదృష్టం. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా విడుదలవుతోంది. ఈ సినిమా చూసినవాళ్లు .. ఇది నిజంగానే థియేటర్లో చూడవలసిన సినిమా అని అంటే నా ప్రయత్నం .. మా నిరీక్షణ ఫలించినట్టే. వరుణ్ తేజ్ 'తొలిప్రేమ' సినిమాకి నేను డైరెక్షన్ డిపార్టుమెంటులో పనిచేశాను. నాకు డైరెక్టర్ గా ఛాన్స్ ఇస్తానని తాను ఆ సమయంలో మాట ఇచ్చాడు. అలాగే ఈ సినిమాతో ఛాన్స్ ఇచ్చాడు. అందుకు నేను ఆయనకి థ్యాంక్స్ చెబుతున్నాను. ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది" అని చెప్పుకొచ్చాడు

## ఆ స్టార్ హీరో కోసం సీన్ లోకి ప్రభాస్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ 'తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తయింది. ప్రభాస్ మ్యాన్లీ లుక్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. 'కేజీఎఫ్' యాక్షన్ ని మించి 'సలార్' లో యాక్షన్ స్టంట్స్ పీక్స్ లో ఉంటాయని మరోవైపు అంతే జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రభాస్ మ్యాన్లీ లుక్ కోసం ఎంతో శ్రమించాల్సి వస్తోంది అన్నది వాస్తవం.'రాధేశ్యామ్' లో లవర్ బోయ్ పాత్ర నుంచి ట్రాన్సఫర్మేషన్ కష్టమైనప్పటికి తప్పని పరిస్థితి. అందుకోసం ప్రత్యేకమైన డైట్ ..నియమ నిబంధనలతో డార్లింగ్ లుక్ పరంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో జగపతి బాబు రాజ్ మన్నార్ అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. 'సలార్' లో ప్రభాస్–జగపతిబాబు పాత్రల మధ్య వచ్చే సన్నివేశాలు ఇంటెన్స్ మోడ్ లో ఉంటాయని తెలుస్తోంది.ఇంకా కొన్ని పాత్రలకు సంబంధించిన వివరాల్ని యూనిట్ గోప్యంగా ఉంచింది. అయితే ఈ సినిమాలో మలయాళం స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ముందుగా ఓ కీలక పాత్రకి లాక్ చేసిన సంగతి తెలిసిందే. కానీ కోవిడ్ కారణంగా షూటింగ్ ఆలస్యం కావడం సహ పృథ్వీ రాజ్ ఇతర కమిట్ కారణాలుగా 'సలార్' నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.దీంతో ఆ పాత్రని ఎవరితో ఫుల్ ఫిల్ చేస్తారు? అన్న ప్రచారం అప్పట్లో సాగింది. అయితే ప్రభాస్..ప్రశాంత్ నీల్ పట్టుబట్టి పృథ్వీరాజ్ నే మళ్లీ ఒప్పించినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో మలయాళం స్టార్ రివీల్ చేసారు. ప్రశాంత్ తో పాటు.. 'సలార్' నిర్మాతలతో మంచి పరిచయం ముందు నుంచి ఉంది. 'కేజీఎఫ్' ని మలయాళంలో నేనే రిలీజ్ చేసాను. గత ఏడాదే 'సలార్' లో నటించాలని ప్రశాంత్ అడిగారు.పాత్ర నచ్చడంతో నేను కూడా అంగీకరించాను. కానీ తర్వాత వేర్వేరు కారణాలు సహా డేట్ల సమస్య తలెత్తడంతో తప్పుకున్నాను. కానీ తర్వాత ప్రశాంత్ తో పాటు ..ప్రభాస్ కూడా స్వయంగా నన్ను కలిసి సినిమా చేయాలని అడిగారు. దీంతో తప్పక డేట్లను సర్దుబాటు చేసుకుని 'సలార్' కోసం ఒప్పుకున్నానని తెలిపారు. పృథ్వీరాజ్ తొలిసారి తెలుగులో 'పోలీస్ పోలీస్' అనే సినిమాలో నటించారు.

## ఆస్కార్ విన్నింగ్ రీమేక్ లో మేజర్



అడవి శేషు లో మల్టీ ట్యాలెంట్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మంచి నటుడే కాదు.అంతకు మించి రైటర్. తనలో ఆ ప్రతిభనే శేషుని అంతటి వాడిని చేసింది. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు దక్కిందంటే డిఫరెంట్ అటెంప్ట్ లనే కారణాలుగా చెప్పొచ్చు. తనలో ఆ లక్షణమే సూపర్ స్టార్ మహేష్ లాంటి స్టార్ హీరోతోనే షెభాష్ అనిపించుకునేలా చేసింది. మహేష్ బ్యానర్లోనే సినిమా చేసే స్థాయికి రీచ్ అయ్యాడు.ప్రస్తుతం జీఎంబీ ప్రొడక్షన్స్ లో 'మేజర్' చిత్రంలో అడవి శేషు నటిస్తోన్న సంగతి తెలిసిందే. మేజర్ ఉన్ని కృష్ణన్ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇటీవలే రషెస్ చూసిన మహేష్ శేషుని పెర్ఫార్మెన్స్ ని ఆకాశానికి ఉత్తేసారు. ఇప్పుడున్న యువ హీరోలలో అరుదైన నటుడు అంటూ కీర్తించారు. 'గుఢచారి'..'ఎవరు' లాంటి చిత్రాలు శేషుకి నటుడిగా మంచి పేరు తీసుకొచ్చాయి. సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రాలతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చాడు. ఆ కాన్ఫిడెన్స్ తోనే 'మేజర్' లో నటించే అవకాశం మహేష్ ఆ యంగ్ హీరోలకి కల్పించారు.తాజాగా శేషు ఓ ఇంటర్వ్యూలో మరో ఆసక్తికర విషయాన్ని రివీల్ చేసారు. త్వరలో ఆస్కార్ విన్నింగ్ మూవీలో నటిస్తున్నట్లు తెలిపారు. ఆస్కార్ విన్నింగ్ మూవీని తెలుగులో రీమేక్ చేస్తున్నట్లు వెల్లడించారు. అతి త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పూర్తి వివరాలు ప్రకటిస్తామని తెలిపారు. దీంతో అనౌన్స్ మెంట్ పై అప్పుడే ఉత్కంఠ మొదలైంది.శేషు రీమేక్ చేయబోయే ఆస్కార్ చిత్రమేంటి? ఏ విదేశీ చిత్రమంటూ ఆసక్తికర డిబేట్ మొదలైపోయింది. సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రాలతో శేషు తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ని క్రియేట్ చేసుకున్నాడు. ఆ క్రేజ్ నే ఉత్కంఠకు దారి తీస్తుంది. అయితే ఈ సినిమా ప్రారంభం అవవ్వడానికి సమయం పట్టే అవకాశం ఉంది. 'మేజర్' మే 27న రిలీజ్ అవుతుంది.అనంతరం ఏడాది చివర్లో 'గుడాఛారి–2' లో నటిస్తాడు. అలాగే 'హిట్' సీక్వెల్ షూటింగ్ కూడా పూర్తి చేసాడు. ఇంకొన్ని పనులు బ్యాలెన్స్ ఉన్నాయి. వాటిని పూర్తిచేసి ఆ సీక్వెల్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. శైలేష్ కొలను ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నేచురల్ స్టార్ నాని నిర్మాణ సంస్థ వాల్ పోస్టర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా కొత్త ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్ర నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నారు. కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాల్ని నిర్మిస్తోన్న జీఏ–2 లాంటి సంస్థలు శేషుతో సినిమా నిర్మించడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు గతంలో ప్రచారం సాగిన సంగతి తెలిసిందే. అలాగే దిల్ రాజు.. మైత్రీ లాంటి సంస్థలు కూడా కంటెంట్ చిత్రాల్ని నిర్మించాలని ఉత్సాహం చూపిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఆ జానర్ చిత్రాలకు ప్రేక్షకుల పెద్ద పీట వేస్తోన్న సంగతి తెలిసిందే.

## శ్రీ విష్ణు నెక్ట్స్ కి ఇంట్రస్టింగ్ టైటిల్




యంగ్ అండ్ ప్రామిసింగ్ టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు, చైతన్య దంతులూరి దర్శకత్వం వహించిన భళా తందనానా లో నటించనున్నారు. ఈ రోజు, నటుడు మరో కొత్త చిత్రానికి సంతకం చేశాడు. చిన్న బడ్జెట్ చిత్రాలను నిర్మించడంలో పేరుగాంచిన లక్కీ మీడియా సంస్థ బెక్కెం వేణుగోపాల్ ఈ కొత్త చిత్రానికి నిర్మాత. అల్లూరి అనే టైటిల్ తో ఈ సినిమా టైటిల్ పోస్టర్ ను ఆన్ లైన్ లో తాజాగా విడుదల చేశారు మేకర్స్. ప్రదీప్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శ్రీవిష్ణు పవర్ ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ యాక్షన్ డ్రామాకి సంగీతం అందించడానికి అర్జున్ రెడ్డి ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఎంపికయ్యారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రం కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## ఓటీటీలో సత్తా చాటుతున్న 'రాధేశ్యామ్'..!




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ – పూజాహెగ్డే జంటగా నటించిన పీరియాడికల్ లవ్ డ్రామా "రాధేశ్యామ్". రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల నడుమ రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపించలేకపోయింది.ప్రేమకు విధికి మధ్య యుద్ధంగా అభివర్ణించబడిన 'రాధేశ్యామ్' సినిమా ద్వారా ఓ అందమైన ప్రేమ కథను చెప్పే ప్రయత్నం చేశారు. భారీ బడ్జెట్ తో యూరప్ బ్యాక్ డ్రాప్ లో విజువల్ గ్రాండియర్ గా రూపొందించారు. అయితే 'బాహుబలి' 'సాహో' వంటి సినిమాల తర్వాత ఒక్క ఫైట్ కూడా లేని లవ్ స్టోరీలో ప్రభాస్ ను ఆడియన్స్ ఊహించుకోలేకపోయారు.మెజారిటీ డార్లింగ్ ఫ్యాన్స్ సైతం 'రాధేశ్యామ్' సినిమా విషయంలో నిరాశ చెందారు. ఫీల్ గుడ్ ఫిల్మ్ అంటూనే ప్రభాస్ చేయాల్సిన సినిమా కాదని కామెంట్స్ చేశారు. అయితే థియేటర్లలో మిశ్రమ స్పందన తెచ్చుకున్న ప్రభాస్ సినిమా.. ఇప్పుడు ఓటీటీ రిలీజ్ లో మాత్రం ఆదరణ దక్కించుకుంటోంది.డిజిటల్ స్క్రీన్ మీద బోరింగ్ సీన్స్ స్కిప్ చేసే అవకాశం ఉండటంతో.. ఎక్కువ మంది ఈ సినిమా చూడటానికి ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో థియేటర్ కు మించిన క్రేజ్ తో ఓటీటీలో భారీ వ్యూయర్ షిప్ సాధిస్తున్నట్లు తెలుస్తోంది. 'రాధేశ్యామ్' సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఫ్యాన్సీ రేటుకు దక్కించుకున్న సంగతి తెలిసిందే.అయితే అగ్రిమెంట్ చేసుకున్న తేదీ కంటే కొంచెం ముందుగానే ఓటీటీలో విడుదల చేశారు. మార్చి 11న థియేట్రికల్ రిలీజ్ కాబడిన ఈ చిత్రాన్ని ఏప్రిల్ 1న తెలుగుతో పాటుగా తమిళ కన్నడ మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ పెట్టారు. ఇందుకుగాను మేకర్స్ కు మరో 25 కోట్లు అదనంగా చెల్లిస్తోందని టాక్.'రాధేశ్యామ్' సినిమా ఫలితం ఎలా ఉన్నా.. నిర్మాతలు మాత్రం నాన్–థియేట్రికల్ బిజినెస్ తో సేఫ్ జోన్ లోనే ఉన్నారని తెలుస్తోంది. ప్రభాస్ క్రేజ్ దృష్ట్యా ఈ సినిమా డిజిటల్ మరియు శాటిలైట్ రైట్స్ భారీ రేట్లకు అమ్ముడయ్యాయి. ఏదైతేనేం థియేట్రికల్ గా ఫెయిల్యూర్ గా మిగిలిన ఈ సినిమా.. ఓటీటీలో మంచి వ్యూయర్ షిప్ సాధిస్తుండటంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.కాగా 'రాధేశ్యామ్' చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ – గోపీకృష్ణ మూవీస్ – టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇందులో కృష్ణంరాజు – భాగ్యశ్రీ – మురళీ శర్మ – సచిన్ ఖేడ్కర్ – జయరామ్ – ప్రియదర్శి – సత్యరాజ్ – కునాల్ రాయ్ కపూర్ – ఎయిర్ టెల్ శాషా ఛత్రి – రిద్ది కుమార్ – సత్యన్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు.జస్టిన్ ప్రభాకర్ ఈ సినిమాకు సంగీతం సమకూర్చగా.. ఎస్ ఎస్ థమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైనింగ్ చేశారు. మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందించగా.. ఆర్.రవీందర్ ప్రొడక్షన్ డిజైనింగ్ నిర్వహించారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ వర్క్ చేశారు.


SNEHA CLUB / SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com